పెన్ పవర్
తెలంగాణ రౌండప్



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, హౌసింగ్ బోర్డు ప్రత్యేక కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం..

# పేదల ఇళ్లతో... అక్రమ వ్యాపారమా..?

- పారదర్శకంగా లాటరీ పద్ధతితోనే లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని విజ్ఞప్తి..!
- అక్రమ కేటాయింపులు సహించేది లేదన్న మాధవరం కృష్ణారావు..
- రూ.2 లక్షలకు ఇళ్ల విక్రయాలంటూ ఆరోపణలు.. పారదర్శక లాటరీకి ఎమ్మెల్యే వివేకానంద డిమాండ్..
- స్పందించకపోతే సచివాలయం ముట్టడిస్తాం: ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కె.పి.వివేకానంద హెచ్చరిక..
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు..
- సెక్రటేరియట్‌కు ఎమ్మెల్యేలు, హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌ను కలిసి వినతిపత్రం అందజేత..
- అధికార పార్టీ నేతల సిఫారసుల మాటున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల దందా..?
- రూ.2 లక్షలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు చేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..
- ఆధారాలతో సమర్పించినట్లు పత్రికా సమావేశంలో వెల్లడించిన కే.పీ.వివేకానంద..
- అర్హులైన పేదలను పక్కనపెట్టి సిఫారసులకు ప్రాధాన్యత ఇస్తూ, ఇళ్లు కేటాయిస్తున్నారన్న ఎమ్మెల్యే మాధవరం..
- రాజకీయ జోక్యానికి తావివ్వకుండా పారదర్శక లాటరీ పద్ధతిలో నిజమైన పేదలను ఎంపిక చేయాలని డిమాండ్..
- ఇందిరమ్మ కమిటీల ఎంపికపై విమర్శలు, కాంగ్రెస్ నాయకుల జోక్యంతో అర్హులైన పేదలకు అన్యాయం..
- ఫిర్యాదులపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే సచివాలయ ముట్టడికి హెచ్చరిక..
- ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న పేదలతో కలిసి ప్రభుత్వ కార్యాలయాల ముందు బైటాయిస్తామని హెచ్చరిక..

**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 22:** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసి, నిజమైన పేదలకు న్యాయం జరిగేలా పారదర్శక లాటరీ విధానంతోనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. హైదరాబాద్ మహానగర పరిధిలోని పలు నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై వస్తున్న అభ్యంతరాలు, అక్రమాల ఆరోపణలను ప్రస్తావిస్తూ గురువారం తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఎల్‌బీనగర్, ఉప్పల్, మహేశ్వరం, అంబర్‌పేట నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు తమ తమ ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల సందర్భంగా చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవకతవకలను ప్రత్యేక కార్యదర్శి వి.పి గౌతమ్ దృష్టికి తీసుకెళ్లారు.. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా కేటాయింపుల ప్రక్రియను సమీక్షించాలని, ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు..

- డబుల్ బెడ్‌రూమ్ కేటాయింపుల్లో అవకతవకలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సమరశంఖం..
- హౌసింగ్ బోర్డు శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌కు ఎమ్మెల్యేల వినతి..



కే.పీ.వివేకానంద .. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే..



మాధవరం కృష్ణారావు.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే..



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ సముదాయం..

-4లో

# విద్యుత్ సరఫరాపై ఎల్‌నినో ఎఫెక్ట్ లేకుండా చూస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎల్‌నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశం, రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో విద్యుత్ కొరత తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రానున్న రబీ, వేసవి సీజన్లలో వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాలను సమర్థంగా తీర్చేందుకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని రోజుకు 140 మిలియన్ యూనిట్లకు పెంచేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిల అంశాలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రోజువారీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సగటున 91 మిలియన్ యూనిట్లకు చేరిందని, ఇటీవల ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి

- మిగతా 5లో...



# కార్మికుల హక్కుల విషయంలో రాజీ లేదు: కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ నుంచి కాపాడటంతో పాటు కార్మికుల హక్కులు, సంక్షేమ పరిరక్షణకు నిరంతరం పోరాడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణిలో అవకతవకలు, టెండర్ల వ్యవహారాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ నాయకులకు సూచించారు. గోదావరిఖనిలో నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన సభ విజయవంతం కావడంతో గురువారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నేతలతో కేటీఆర్

- మిగతా 4లో...

## 108 అంబులెన్స్ సిబ్బంది చొరవతో..

# ఇంట్లోనే సురక్షిత ప్రసవం..!

### తల్లి, బిడ్డ క్షేమం.. పండంటి ఆడబిడ్డ జననం..!

- కుత్బుల్లాపూర్ చింతల్‌కు చెందిన ఓ గర్భిణికి పురిటి నొప్పులు..108 కు సమాచారం..
- వెంటనే చేరుకున్న సిబ్బంది నరేందర్‌రెడ్డి, డ్రైవర్ బాలు..
- సమయస్ఫూర్తితో వ్యవహరించిన అంబులెన్స్ సిబ్బంది..
- ఇంట్లోనే సురక్షిత ప్రసవం.. పండంటి ఆడబిడ్డ జననం..
- తల్లీబిడ్డ క్షేమం.. 108 సిబ్బందికి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు..



-5లో

# పేదల ఇళ్లతో అక్రమ వ్యాపారమా..?

## కైతలాపూర్ కేటాయింపులపై ప్రత్యేకంగా ఫిర్యాదు..!

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కీలకంగా అభ్యంతరాలు వ్యక్తం చేశారు.. నిజమైన పేదలకు ఇళ్లు కేటాయించాల్సి ఉండగా, మంత్రులు, అధికారుల సిఫారసుల ఆధారంగా లాటరీ విధానాన్ని అనుసరించకుండా ఇష్టానుసారంగా కేటాయింపులు జరుగుతున్నాయని ఆరోపించారు.. ఇందుకు సంబంధించిన ఆధారాలను హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శికి చూపించినట్లు తెలిపారు.. ఇళ్ల కేటాయింపుల ప్రక్రియలో పారదర్శకత లోపిస్తే అర్హులైన నిరుపేదలు నష్టపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడి, అధికారుల సిఫారసులకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పేదల అర్హతలను ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్పష్టం చేశారు..

## ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యమా..?

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇష్టారాజ్యానికి వదిలేస్తున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక ప్రక్రియలో రాజకీయ జోక్యం పెరిగితే నిజమైన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.. ఇప్పటికే కొన్ని అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటాయింపులపై సమగ్ర పరిశీలన జరపాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు.. అర్హత కలిగిన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగే విధంగా స్పష్టమైన విధివిధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు..

దరఖాస్తుదారులతో సెక్రటేరియట్ ముట్టడిస్తాం: ఎమ్మెల్యే మాధవరం..

నిజమైన పేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వక్రమార్గంలో ఇతరులకు కేటాయిస్తే సహించేది లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.. కేటాయింపుల్లో అక్రమాలు కొనసాగితే ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో, సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. పేదల సొంతింటి కలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం తగదని, పారదర్శకమైన ఎంపిక విధానం ద్వారానే అర్హులకు ఇళ్లు అందించాలని స్పష్టం చేశారు..



## రూ.2 లక్షలకు డబుల్ బెడ్‌రూమ్.. దందాపై ఆధారాలు సమర్పించిన ఎమ్మెల్యే..

అంతేకాకుండా, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను రూ.2 లక్షలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరపాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద డిమాండ్ చేశారు.. ఈ దందా అంశాలకు సంబంధించి తమ వద్ద ఉన్న ఆధారాలను ప్రత్యేక కార్యదర్శికి అందజేసినట్లు వెల్లడించారు.. హౌసింగ్ శాఖ అధికారులు ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి, ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వివేకానంద కోరారు. పేదల కోసం ఉద్దేశించిన ఇళ్లను రాజకీయ పలుకుబడి, సిఫారసులకు, అక్రమ లావాదేవీలకు వేదికగా మారనివ్వకూడదని ఆయన స్పష్టం చేశారు.. ప్రభుత్వం తక్షణమే స్పందించి పారదర్శకమైన లాటరీ విధానాన్ని అమలు చేయకపోతే ప్రభుత్వ కార్యాలయాలతో పాటు సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పేదల హక్కు అని, వాటిని అర్హులైన లబ్ధిదారులకే లాటరీ పద్ధతిలో కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, వివేకానంద, లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత, అర్హులైన పేదలకు న్యాయం, రాజకీయ జోక్యానికి అడ్డుకట్ట వంటి అంశాలపై వారు తమ అభిప్రాయాలను హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శికి వివరించారు..

## రూ.2 లక్షలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అమ్మకాలు: ఎమ్మెల్యే వివేకానంద..

సిఫారసులతో అక్రమ కేటాయింపులపై, ఆధారాలు, పారదర్శక లాటరీ విధానంతోనే పేదలకు ఇళ్లు కేటాయించాలని, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శికి ఫిర్యాదు చేశారు.. నిరుపేదలకు మాత్రమే దక్కాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద తీవ్రంగా స్పందించారు. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సిఫారసులతో ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయనే ఆరోపణలతో పాటు, ఒక్కో ఇంటిని రూ.2 లక్షలకు విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలతో తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా సచివాలయానికి వెళ్లి హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన సందర్భంగా వివేకానంద, కీలక విషయాలను మీడియాతో ప్రస్తావించారు.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తిగా పారదర్శకంగా జరగాలని, అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇళ్లు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పథకమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకమని వివేకానంద పేర్కొన్నారు.. అర్హులైన లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేసే విధానం ద్వారా కేటాయింపుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం ఇళ్ల కేటాయింపులపై అనేక ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.

అధికార పార్టీకి చెందిన కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సిఫారసులు చేస్తూ అర్హతలతో సంబంధం లేకుండా ఇళ్ల కేటాయింపులకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు..



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందజేసిన వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ ఐఏఎస్..

సెక్రటేరియట్ ప్రెస్ గ్యాలరీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు..



# కార్మికుల హక్కుల విషయంలో రాజీ లేదు: కేటీఆర్

-3 పేజీ తరువాయి

సమావేశమయ్యారు. సభ విజయవంతానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను అభినందించారు. సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, కార్మికుల సమస్యలు, సంస్థ భవిష్యత్తు, కార్మిక సంఘం బలోపేతంపై చర్చించారు. సింగరేణి ఆర్థిక వ్యవహారాలు, బొగ్గు ఉత్పత్తి తగ్గుదల, టెండర్లలో అక్రమాల ఆరోపణలు, సంస్థకు రావాల్సిన నిధుల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేటీఆర్ సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సంస్థ ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిర్ణయాలపై రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలను ప్రశ్నించాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు అందించిన లాభాల వాటా, ఆధారిత ఉద్యోగాలు, వైద్య సదుపాయాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు. కార్మికులకు రావాల్సిన బోనస్, లాభాల వాటా, ఇతర ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రశ్నించాలని తెలిపారు.సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సమావేశంలో చర్చించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంస్థ పరిరక్షణ,

టీబీజీకేఎస్ బలోపేతం కోసం సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాజిరెడ్డి, కాపు కృష్ణ, ప్రభాకర్ రావు, వీరభద్రం, గడప రాజయ్య, నాగేల్లి వెంకటేశ్వర్లు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన తప్పులు సరి చేస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:** : బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు. ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు.తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ–డీ జాబితా నుంచి బీసీ–ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు. ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు.తన పనితీరుపై మాట్లాడుతూ పరోక్షంగా గత సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు.పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. పండుగ సాయన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. బలహీనవర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ లో అలయ్ బలయ్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే 'అలయ్ బలయ్' సాంస్కృతిక కార్యక్రమం ఈరోజు అట్టహాసంగా ప్రారంభమైంది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మిల నేతృత్వంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెబుతూ, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ప్రతి ఏటా దసరా తర్వాత కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. బతుకమ్మ, బోనాలు, డప్పు, గుస్సాడీ, కోలాటం వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది 'నషా ముక్త్ భారత్' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం.ఈ వేడుకలకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలు పార్టీల నేతలు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు.

## 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం

**హైదరాబాద్ పెన్ పవర్:** రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించినట్టు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2–3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10–12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం జిల్లా కలెక్టర్లకు నిధులు విడుదల చేస్తున్నారు.. కానీ ఇంతవరకు మన తెలంగాణ ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు.. తక్షణ ఆర్థిక సాయం ప్రకటించలేదు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో ఫెయిల్ అయిపోయారన్నారు. ఇయ్యాళ్ల కొందామంటే కరెంట్ లేదని రేవంత్ రెడ్డి బీద అరుపులు మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.

## నకిలీ నంబర్ ప్లేట్.. లైసెన్స్ లేని డ్రైవర్

**హైదరాబాద్ పెన్ పవర్:** మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వరంగల్ హైవే పిల్లర్ నంబర్ 57 వద్ద ఉదయం సుమారు 6:30 గంటలకు ఓ ఫార్చ్యూనర్ కారు ముందు వెళ్తున్న ఓ వాహనాన్ని వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముందు వెళ్తున్న కారులో ప్రయాణిస్తున్న భార్యభర్తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు వెంటనే వారిని హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి కారణమైన యువకుడిని అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సివిల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సాయిశివ (30), తన భార్య మేఘన (28)తో కలిసి టీ08 జు= 7435 నంబరు గల ఐ10 కారులో ఎల్‌బీ నగర్ నుంచి వరంగల్ జిల్లా నర్సంపేట వైపు బయలుదేరారు. వీరి కారు పీర్జాదీగూడ హైవే పిల్లర్ నంబర్ 57 సమీపానికి చేరుకోగానే, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టయోటా ఫార్చ్యూనర్ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి ముందున్న ఐ10 కారు పల్టీ కొట్టింది. అనంతరం ఫార్చ్యూనర్ కారు ముందుకు వెళ్లి విద్యుత్ స్తంభాన్ని సైతం ఢీకొట్టి ఆగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయిశివ, మేఘన దంపతులను చికిత్స నిమిత్తం చైతన్యపురిలోని ఓజోన్ ఆసుపత్రికి తరలించారు.ఫార్చ్యూనర్ కారు నడిపిన వ్యక్తిని నారపల్లికి చెందిన మంగీలాల్ కుమారుడైన 19 ఏళ్ల అకున్ సబర్వాల్‌గా గుర్తించారు. సదరు వ్యక్తి మద్యం సేవించి ఉన్నట్లు అనుమానం వ్యక్తమైంది. అంతేకాకుండా, డ్రైవింగ్ లైసెన్స్ గురించి ఆరా తీయగా తన వద్ద లైసెన్స్ లేదని తెలిపినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రమాదానికి కారణమైన ఫార్చ్యూనర్ కారుకు అమర్చిన నంబర్ ప్లేట్ కూడా నకిలీదిగా పోలీసులు గుర్తించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు భారతీయ న్యాయ సంహిత (దీఛీూ) సెక్షన్లు 281, 125(ఖ) తో పాటు మోటారు వాహనాల చట్టం (వీఎ ూళీ) లోని సెక్షన్లు 181, 185(ఖ), 183, 184, 185, 179(1), 179(2), 80(ూ), 50, 51 కింద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు. డ్రైవింగ్ లైసెన్స్ లేదని తెలిసి కూడా వాహనం నడపడానికి అనుమతించినందుకు వాహన యజమాని మంగీలాల్‌పై కూడా వీఎ ూళీ సెక్షన్ 180 కింద కేసు నమోదు చేశారు.మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, నకిలీ నంబర్ ప్లేట్లు వాడటం చట్టరీత్యా తీవ్రమైన నేరాలని పోలీసులు తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇచ్చే యజమానులపై కూడా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను ఎల్లప్పుడూ కలిగి ఉండాలని సూచించారు

- కుత్బుల్లాపూర్ చింతల్‌కు చెందిన ఓ గర్భిణికి పురిటి నొప్పులు..108 కు సమాచారం..
- వెంటనే చేరుకున్న సిబ్బంది నరేందర్‌రెడ్డి, డ్రైవర్ బాలు..
- సమయస్ఫూర్తితో వ్యవహరించిన అంబులెన్స్ సిబ్బంది..
- ఇంట్లోనే సురక్షిత ప్రసవం.. పండంటి ఆడబిడ్డ జననం..
- తల్లీబిడ్డ క్షేమం.. 108 సిబ్బందికి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు..




# 108 అంబులెన్స్ సిబ్బంది చొరవతో..

# ఇంట్లోనే సురక్షిత ప్రసవం..!

## -తల్లి, బిడ్డ క్షేమం.. పండంటి ఆడబిడ్డ జననం..!


ప్రసవం అనంతరం తల్లి,బిడ్డను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న 108 సిబ్బంది.

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, అక్టోబర్ 22:** అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఆసుపత్రికి తీసుకెళ్ళే సమయం లేకపోవడంతో, ఓ గర్భిణికి సురక్షితంగా ఇంటివద్దే ప్రసవం చేయించారు.. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.. కుత్బుల్లాపూర్ చింతల్‌కు చెందిన గోపికృష్ణ భార్య అక్షిత గర్భిణిగా ఉంది.. గురువారం తెల్లవారుజామున ఆమెకు పురిటి నొప్పులు తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో అంబులెన్స్ సిబ్బంది నరేందర్‌రెడ్డి, డ్రైవర్ బాలు హుటాహుటిన ఆమె ఇంటికి చేరుకున్నారు. అక్షిత పరిస్థితిని పరిశీలించిన సిబ్బంది, ప్రసవం తక్షణమే జరిగే అవకాశం ఉందని గుర్తించి ఇంట్లోనే ప్రసవానికి అవసరమైన సహాయం అందించారు.. ఈ క్రమంలో అక్షిత పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం వారిని మెరుగైన వైద్య పర్యవేక్షణ కోసం షాపూర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. తమ కుటుంబంలో ఆడబిడ్డ జన్మించడంతో గోపికృష్ణ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి, సురక్షిత ప్రసవానికి సహకరించిన 108 అంబులెన్స్ సిబ్బంది నరేందర్‌రెడ్డి, డ్రైవర్ బాలుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో అంబులెన్స్ సిబ్బంది అందించిన సేవలను పలువురు అభినందించారు..

# విద్యుత్ సరఫరాపై ఎల్‌నినో ఎఫెక్ట్ లేకుండా చూస్తాం

-3 పేజి తరువాయి

నమోదైందని అధికారులు వివరించారు. ఈ స్థాయి నుంచి ఉత్పత్తిని మరింత పెంచి రోజుకు 140 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కోల్ ఇండియా లిమిటెడ్ నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా అనుసంధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గం ద్వారా బొగ్గు సరఫరా నవంబర్ నుంచి ప్రారంభం అవుతుందని వెల్లడించారు.విద్యుత్ ఉత్పత్తి పెంపులో భాగంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కేంద్రంలోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయని... ఐదో యూనిట్‌ను ఈ నెల 20న గ్రిడ్‌కు అనుసంధానించామని, మిగిలిన సాంకేతిక, నిర్వహణపరమైన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ఐదో యూనిట్‌ను పూర్తిస్థాయి వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువస్తున్నామని అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. టీజీజెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల రోజు వారీ సగటు ఉత్పత్తి గత ఏడాది సుమారు 76.46 మిలియన్ యూనిట్లు ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 21 నాటికి 90.97 మిలియన్ యూనిట్లకు చేరిందన్నారు. అక్టోబర్ 16న ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని అధికారులు తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లోని అన్ని యూనిట్లు గరిష్ఠ సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ను పెంచాలని, ఉత్పత్తిని రోజువారీ సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

**ఖాయిలా పరిశ్రమల విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్**

తెలంగాణ రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిల చెల్లింపుల విషయంలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానం ద్వారా బకాయిల చెల్లింపును సులభతరం చేసి, వినియోగదారులకు ప్రయోజనం కలిగించేలా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మూతపడిన పరిశ్రమల యాజమాన్యాలతో సమన్వయం చేసుకొని, విద్యుత్ బకాయిల పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, నిబంధనలపై అవగాహన కల్పించాలని డిస్కంల సీఎండీలను డిప్యూటి సిఎం ఆదేశించారు. ఈ విధానం ద్వారా అర్హత కలిగిన పరిశ్రమలకు బకాయిల చెల్లింపుల్లో కొంతమేర వెసులుబాటు లభించడంతో పాటు, విద్యుత్ పంపిణీ సంస్థలకు దీర్ఘకాలిక బకాయిల వసూళ్లకు అవకాశం కలుగుతుందన్నారు. అలాగే సింగరేణి, జెన్‌కో, ట్రాన్స్‌కో తదితర సంస్థలకు వివిధ విభాగాల నుంచి రావాల్సిన బకాయిల వసూలుకు చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా దానికి అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, జెన్‌కో సీఎండీ హరీశ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఆర్పిడిసిఎల్ సీఎండీ ముషారఫ్, సింగరేణి డైరెక్టర్ గౌతం పోట్రు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను గ్రూపు-ఏ లోకి మార్చడంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం



**హైదరాబాద్ పెన్ పవర్:**
ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిరుపేదల కోసం జీవితాలను త్యాగం చేసిన పోరాటయోధులు పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ట్యాంక్ బండ్ పరిసరాల్లో ప్రతిష్టించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పండుగ సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సాయన్నపై రూపొందించిన పాటలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ముదిరాజ్ కమ్యూనిటీని బీసీ-డీ నుంచి మరో గ్రూపులోకి మార్చే అంశంపై గతంలో సరైన లెక్కలు లేవన్న కారణంగా న్యాయస్థానాలు ఆ ప్రతిపాదనను తిరస్కరించాయని గుర్తుచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రాతిపదికగా భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ముదిరాజ్‌లను గ్రూపు-ఏ లోకి మార్చడంపై మంత్రివర్గ ఉపసంఘం సమగ్రంగా అధ్యయనం చేస్తుందని తెలిపారు. ఈ ఉపసంఘం న్యాయనిపుణులు, అధికారులతో సంప్రదింపులు జరిపిన మీదట, మంత్రివర్గంలో చర్చించి ముదిరాజ్‌లకు న్యాయం జరిగేలా సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో ఇప్పుడు బీసీల లెక్కలు (హజుజుజుజూజ) పక్కాగా ఉన్నాయని, పక్కా ప్రణాళికతో సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ముదిరాజ్‌లను బీసీ-ఏ గ్రూపులో చేర్చడం ద్వారా గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందన్న అనుమానాలు, అపోహలు ఉన్నాయని, అన్ని వివరాలపై ఆ వర్గాలతో చర్చించి వారిలోని అపోహలను దూరం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి సూచించారు.

స్వతంత్ర భారతదేశంలో ఎవరూ చేయని పని, జనగణనలో కులగణన చేసి చూపించాం. 2024 ఫిబ్రవరి 4న కమిషన్ ఏర్పాటు చేసి సరిగ్గా ఏడాదికి 2025 ఫిబ్రవరి 4 నాటికి కులగణన లెక్కలు చేసి దేశానికి ఆదర్శంగా నిలబడ్డాం

ఆ కులగణన లెక్కలే బలహీనవర్గాలకు ధైర్యాన్నిచ్చాయి. అడిగే హక్కును కల్పించింది. ప్రతి ఇంటి తలుపుతట్టి సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. లెక్కల్లో తేడాలు ఉన్నాయని భావిస్తే, ఏదైనా కారణంతో ఎవరి వివరాలైనా నమోదు కాకపోతే, వారి వివరాలను నమోదు చేయించండి

ఒకటి అరా ఎక్కడైనా తప్పిపోతే లెక్కలను సవరించుకోవడం మన బాధ్యత. ప్రభుత్వం ఓపెన్ మైండ్ తో ఉంది. పక్కాగా లెక్కగట్టి సామాజిక న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ ఆశయం. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పక్కా న్యాయం జరగాలన్నదే లక్ష్యం. అని ముఖ్యమంత్రి వివరించారు.

ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం చాలామంది బిడ్డలు ప్రాణాలు కోల్పోయారని, 40 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించిందని గుర్తుచేశారు. దేశంలోనే ఎస్సీ కులాల వర్గీకరణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలబడ్డామని చెప్పారు.

ఇలా జటిలమైన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆలస్యమైనా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది. ఈ జాతి సమస్యలపై సంపూర్ణ అవగాహన నాకుంది.

నిరుపేదలు, బహుజనులకు అండగా వారి భూములను రక్షించాలని, జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పౌరుషంతో నేలకొరిగినా ఫరవాలేదని సర్వం ఒడ్డి పండుగ సాయన్న పోరాటం చేశారని కొనియాడారు. నిరుపేదలు పండుగ సాయన్న పేరును జానపదాల రూపంలో పల్లెల్లో ఇప్పటికీ స్మరిస్తారని చెప్పారు.

ఆ గొప్ప పోరాటయోధుడు పాలమూరు బిడ్డ అయినందుకు నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. జాతి మొత్తం తలెత్తుకునే విధంగా చరిత్ర పుటల్లో పండుగ సాయన్నకు ఒక పేజీ ఉండాలి. సమాజానికి ఉపయోగపడేది ఏదైనా తక్షణ నిర్ణయం తీసుకుంటానని చెప్పారు

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు గురించి ముఖ్యమంత్రి గారు ప్రస్తావిస్తూ.. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలు వేటినీ రద్దు చేయకపోగా వాటిని మరింత మెరుగ్గా రెండింతలు చేసి అమలు చేస్తున్నామని వివరించారు

గతంలో 2 రూపాయలకే కిలో బియ్యం పథకం ఉంటే ఇప్పుడు రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత కరెంటిస్తే, ఇప్పుడు 200 యూనిట్ల లోపు వినియోగదారులు 55 లక్షల కుటుంబాలకు ఉచితంగా గృహవిద్యుత్ ఇస్తున్నాం.

రూ. 2 లక్షలున్న రాజీవ్ ఆరోగ్యశ్రీని పరిమితిని రూ. 10 లక్షలకు పెంచాం. రైతు భరోసా రూ. 10 వేలు ఉంటే రూ. 12 వేలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 14 వేల కోట్లకు పైగా వెచ్చించింది.

25 లక్షలకు పైగా రైతులకు రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేశాం. నిరుపేదలకు 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి ఏ పథకం ఆపలేదు. మంచి పని ఎవరు చేసినా వాటిని మరింత మెరుగ్గా చేసి అమలు చేశామే తప్ప ఏ ఒక్కటీ ఆపలేదు అని స్పష్టం చేశారు. సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జ్యోతీరావు పూలే, చాకలి ఐలమ్మ ఎంతో మంది బహుజనుల కోసం పోరాడిన యోధులని గుర్తుచేశారు. కొందరు పోరాటయోధుల చరిత్రను కనుమరుగు చేశారు. జాతి కోసం జీవితాంతం తపించి, సర్వం త్యాగం చేసిన వారికి చరిత్రలో స్థానం లేకపోతే, ఈ నేల ఉన్నా లేకపోయినా ఒకటే అని వ్యాఖ్యానించారు.

సర్వాయి పాపన్న గౌడ్, జ్యోతీరావు పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసినట్టుగానే ట్యాంక్ బండ్ చుట్టూ ఉన్న ప్రాంతంలో దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తాం అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , ఈటల రాజేందర్, సలహాదారు వీ హనుమంతరావు , ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువే.




**సిద్దిపేట పెన్ పవర్:**
గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామంలో సాగునీరు, కరెంటు అందక ఎండిపోయిన వరి పంట పొలాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఈరోజు సందర్శించి పరిశీలించారు. చేతికొచ్చే దశలో ఎండిపోయిన పొలాలను చూపుతూ కన్నీరుమున్నీరైన బాధిత రైతులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం రైతులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్ల వానాకాలంలోనే దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులంతా తీవ్ర ఆందోళనలో ఉంటే, ఈ ప్రభుత్వం మాత్రం మొద్దునిద్ర పోతోంది. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువే. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడతాయని 10 నెలల క్రితమే శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు హెచ్చరించినా ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

కరువు పరిస్థితులతో ఆదిలాబాద్, నల్లగొండ, మెదక్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం తదితర జిల్లాల్లో పత్తి రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాక కుదేలయ్యారు. ఎకరాకు 10 క్వింటాళ్లు రావాల్సిన పత్తి దిగుబడి నేడు 2, 3 క్వింటాళు కూడా వచ్చే పరిస్థితి లేదు. పొరుగున ఉన్న మహారాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్షణ సాయంగా ఎకరాకు రూ. 5,000 విడుదల చేసింది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. మరికొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కలెక్టర్లకు నిధులు ఇచ్చాయి.

కానీ తెలంగాణ ప్రభుత్వం ఇంతవరకు కరువు మండలాలు ప్రకటించలేదు, పైసా సాయం చేయలేదు. ఎల్‌నినో హెచ్చరికలు రాగానే ఇతర రాష్ట్రాలు 10 నెలల ముందే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకుని, థర్మల్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు సమకూర్చుకున్నాయి.

కానీ రేవంత్ రెడ్డి 9 నెలల పాటు నిద్రపోయి, సమీక్షలు చేయకుండా, కోల్ ఇండియాతో మాట్లాడి బొగ్గు తేకుండా ఇప్పుడు రైతులు రోడ్డెక్కి సబ్ స్టేషన్లను ముట్టడిస్తుంటే కొందామన్నా కరెంటు దొరకడం లేదని బీద అరుపులు అరుస్తున్నారు. తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి అధికారులను సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి చిందులు వేస్తున్నారు. సకాలంలో ఆదేశాలు ఇవ్వని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న ఉపముఖ్యమంత్రిని ముందుగా సస్పెండ్ చేయాలి. సమస్య నెత్తిమీదకు వచ్చాక నిన్న యాదాద్రి ఐదో యూనిట్‌ను సింక్రనైజ్ చేశారు, ఈ పని ముందే చేసి ఉంటే పంటలు ఎండేవి కావు. నాడు కరోనా విపత్తు వచ్చినప్పుడు కేసీఆర్ ప్రజలకు రక్షణ కవచంలా నిలబడితే.. నేడు ఎల్‌నినో వస్తే రేవంత్ రెడ్డి ప్రజలను శిక్షిస్తున్నారు. కరోనా సమయంలో కేసీఆర్ భయపడకుండా స్వయంగా గాంధీ ఆసుపత్రికి వెళ్లి పేషెంట్లను పరామర్శించి ధైర్యం చెప్పారు. యుద్ధ విమానాల్లో ఆక్సిజన్ తెప్పించారు. రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లు సమకూర్చారు. లాక్‌డౌన్‌లో ప్రజలు ఇబ్బంది పడకూడదని కేసీఆర్ 87 లక్షల తెల్ల రేషన్ కార్డుదారులకు రూ. 1,500 చొప్పున నగదు, మనిషికి 10 కిలోల ఉచిత బియ్యం, ప్రైవేట్ స్కూల్ టీచర్లకు రూ. 2,000 ఆర్థిక సాయం అందించారు. ప్రాణాలకు తెగించి పనిచేసిన డాక్టర్లు, పోలీసులకు 10 శాతం వేతనం, మున్సిపల్, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు రూ. 1,000 జీతం పెంచి ప్రోత్సహించారు. కరోనా కష్టకాలంలోనూ రైతులకు నిరంతర కరెంటు, సాగునీరు ఇచ్చి, విశాఖపట్నం పోర్టులో స్పెషల్ ఆఫీసర్లను పెట్టి యూరియా తెప్పించి, బీహార్ నుంచి ప్రత్యేక రైళ్లలో హమాలీలను రప్పించి కేసీఆర్ కోటి టన్నుల పంట పండించారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం "పైసలు పెడితే నీళ్లు దొరుకుతాయా?" అంటూ ఉచిత డైలాగులు కొడుతూ ఎల్‌నినో పేరిట క్రాప్ హాలిడే ప్రకటించారు. బూరుగుపల్లి గ్రామంలో అరవింద్ రెడ్డి అనే యువ రైతు తన 3 ఎకరాల పొలాన్ని కాపాడుకోవడానికి కరెంటు లేక రోజుకు రూ. 4,000 జనరేటర్ కిరాయి, రూ. 3,000 డీజిల్ కలిపి రోజుకు రూ. 7,000 చొప్పున మూడు రోజుల్లో రూ. 21,000 ఖర్చు పెట్టాడు. అయినా కరెంటు రాకపోవడంతో పెట్టుబడి తడిసిమోపెడవుతుందని పంటను వదిలేస్తే 2.5 ఎకరాలు ఎండిపోయి కేవలం అర ఎకరం మాత్రమే మిగిలింది. కేసీఆర్ పాలనలో దుకాణాల్లో ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, బావుల దగ్గర ఆయిల్ ఇంజన్లు, జనరేటర్లు మాయమైపోతే.. కాంగ్రెస్ మార్పు పాలనలో మళ్లీ పాత రోజులు తెచ్చి జనరేటర్లకు గిరాకీ పెంచారు. ఇదే బూరుగుపల్లిలో స్వామి అనే రైతు 3 ఎకరాలు నాటేస్తే 2 ఎకరాల 30 గుంటలు ఎండిపోయి 10 గుంటలే మిగిలింది. దయ్యాల యాదగిరి అనే రైతు 10 ఎకరాలు వేస్తే 9 ఎకరాలకు పైగా ఎండిపోయిందని కన్నీరు పెట్టుకున్నాడు.

నరసింహులు అనే రైతు వేసిన ఒక్క ఎకరం పూర్తిగా ఎండిపోయింది. సత్యనారాయణ అనే మరో రైతు 6 ఎకరాలు నాటేస్తే 3 ఎకరాలు ఎండిపోయింది. లో-వోల్టేజీ, టూ ఫేజ్ కరెంటు వల్ల స్టార్టర్లలో పత్తులు కొట్టుకుంటూ రెండుసార్లు మోటార్లు, ఒకసారి ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి రూ. 10 వేల చొప్పున నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

నాడు కేసీఆర్ హయాంలో హైదరాబాద్ హైటెక్ సిటీలో ఎంత నాణ్యమైన కరెంటు ఉండేదో, రైతుల బోర్ల దగ్గర కూడా అంతే నాణ్యమైన కరెంటు ఉండేది. బూరుగుపల్లి పరిసరాల్లోనే వందలాది ఎకరాలు పొట్ట దశకు వచ్చి, మరో 20 రోజుల్లో కోతకు వచ్చే సమయంలో నీళ్లు లేక కరెంటు లేక నోటికాడి బుక్క మట్టిపాలవుతోంది. కేసీఆర్ గారు ఉన్న ఐదేళ్లలో యాసంగి, వానాకాలాల్లో బంగారంలా పంటలు పండాయని, వానాకాలంలో నీళ్లు లేకపోవడం ఇదే మొదటిసారని రైతులు వాపోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మోటార్లు ఆన్ చేసి నీళు నింపుకోవచ్చని, తమకు సంబంధం లేదని చీఖూూ హైకోర్టులో స్పష్టంగా అఫిడవిట్ వేసింది.

కానీ కన్నెపల్లి పంపులు ఆన్ చేసి మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ నింపితే కేసీఆర్ గారికి పేరు వస్తుందని, తమ అబద్ధాలు బయటపడతాయనే రాజకీయ కక్షతోనే రేవంత్ రెడ్డి నీళ్లు ఎత్తకుండా గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట, మెదక్, రామాయంపేట, భువనగిరి, యాదాద్రి ప్రాంతాల్లో పంటలను ఎండబెడుతున్నారు. కాళేశ్వరం రెండో టీఎంసీ పనులను మూడేళ్లుగా ఆపేశారు. ఆ పనులు పూర్తి చేసి ఉంటే మల్లన్న సాగర్‌లోకి రోజుకు 2 టీఎంసీల నీళ్లు వచ్చేవి, హైదరాబాద్ తాగునీటికి, మూసీకి కూడా నీళ్లు అందేవి.

దేవాదుల ప్రాజెక్టు వద్ద కేసీఆర్ గారు కట్టిన సమ్మక్క బ్యారేజీలో గోదావరి నీళ్లు అందుబాటులో ఉన్నా.. 10 మోటార్లకు గాను 7, 8 మోటార్లను మాత్రమే నడుపుతూ, 24 గంటలకు బదులు 8 గంటలే నడిపి 16 గంటలు బంద్ పెడుతూ వరంగల్ జిల్లాలో కృత్రిమ కరువు సృష్టించారు. నీళ్ల కోసం ముఖాన్ని మొగులుకు పెట్టి చూడాల్సిన పనిలేదు, కట్కొత్తుతే చాలు రెండు పంటలు పండాలి అని కేసీఆర్ రు ప్రాజెక్టులు కడితే, ఉన్న నీళ్లను ఎత్తడం కూడా ఈ దద్దమ్మ ప్రభుత్వానికి చేతకావడం లేదు. ముఖ్యమంత్రి సొంత జిల్లా పాలమూరులో కల్వకుర్తి కింద శ్రీశైలంలో నీళ్లు ఉన్నా, 24 గంటలు మోటార్లు నడిపి 35 టీఎంసీలు ఎత్తాల్సిన చోట కేవలం 8 గంటలే నడిపి 13 టీఎంసీలు మాత్రమే ఎత్తారరని అన్నారు.

## కొమురం భీమ్, పండుగ సాయన్న కు కేటీఆర్ నివాళులు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఆదివాసీ యోధుడు కొమురం భీమ్, బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, ఆ మహనీయుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అన్యాయంపై పోరాడి, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాలను అంకితం చేసిన వారి పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ జాన్సన్ నాయక్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు అండగా ఉంటా
## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యుడు దాస్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి, పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వాలి. గుడిసెవాసులను బెదిరిస్తున్నారు, స్థలాన్ని కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యుడె దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. వడ్డేపల్లి..... వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పేదల పొట్టగొట్టాలని చూస్తే సహించేది లేదని దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. బుధవారం రోజున హన్మకొండ వడ్డేపల్లిలోని ఆయన నివాసంలో వైఎస్సార్ నగర్ గుడిసెవాసులు వినయ్ భాస్కర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు తమను బెదిరిస్తున్నారంటూ బాధితులు ఆయనకు ఒక లిఖితపూర్వక వినతిపత్రాన్ని అందజేసి, న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్సార్ నగర్‌లో పేద ప్రజలు నివాసముంటున్న భూములపై కొందరు బడా బాబులు, పెద్దల కన్ను పడిందని విమర్శించారు. సీలింగ్ యాక్ట్‌లో ఉన్న ఈ భూముల్లో జరిగిన నిర్మాణాలకు గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అనుమతులు రాలేదని, ఇప్పుడు ఈ కాంగ్రెస్ పాలనలో కొన్ని నిర్మాణాలకు అనుమతులు వచ్చాయంటే ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు అవినీతి పరులతో ములాఖత్ అయ్యారని అర్థమవుతోందని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో పేదలకు మేలు చేయడం పక్కనబెట్టి, వారి గుడిసెలను దౌర్జన్యంగా కూల్చుతూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు గుడిసెవాసులను నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఆ విలువైన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

పేదలను బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గుడిసెవాసులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ నగర్‌లో నివసిస్తున్న అర్హులైన గుడిసెవాసులందరికీ తక్షణమే ప్రభుత్వ పట్టాలు పంపిణీ చేయాలని, వారందరికీ అక్కడే పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కరెంట్ పోల్ ను ఢీకొన్న కారు.. రెండు కార్లు ధ్వంసం

**హైదరాబాద్ పెన్ పవర్:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి వరంగల్ జాతీయ రహదారి లో గురవుఆరం తెల్లవారుజామున కారు కరెంట్ పోల్ ను డీ కొట్టింది. దాంతో స్థంభం విరిగి కారు పై పడి రెండు కార్లు ధ్వంసం అయ్యాయి.

కారు డ్రైవర్ ఆకున్ సభర్వాల్,(19) స్వల్ప గాయాలు అయ్యాయి. తెల్లవారుజామున ఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పింది.

## ఘట్‌కేసర్‌లో యువకుడి దుర్మరణం..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఔషాపూర్‌లో విషాదం చోటుచేసుకుంది. వాగ్వాదం నేపథ్యంలో ఓ యువకుడిని రోడ్డుపైకి నెట్టడంతో లారీ కింద పడి మృతి చెందాడు.

పోలీసుల వివరాల ప్రకారం... రాత్రి 8.30 గంటల సమయంలో హెచ్‌ఎల్ స్పిరిట్ వైన్స్ ఎదుట నలుగురి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో భువేకాంత్ శ్యామ్ అనే వ్యక్తి దుర్లభ్‌ను రోడ్డుపైకి నెట్టడంతో, అటుగా వెళ్తున్న లారీ వెనుక చక్రాల కింద పడి దుర్లభ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన అనంతరం పారిపోయేందుకు ప్రయత్నించిన ముగ్గురిని స్థానికులు పట్టుకున్నారు.

మృతుడు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కూలీగా గుర్తించారు. ప్రత్యక్ష సాక్షి సయ్యద్ అక్రమ్ అలీ ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల (ఉమ్మడి రంగారెడ్డి జిల్లా) సన్నాహక సమావేశం.

**హైదరాబాద్ పెన్ పవర్:**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ రోజు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్సీ ఎన్నికల ఎల్బీ నగర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్, ఎంపీ మల్లు రవి, ఏఐసీసీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్,రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ నేతలు, డివిజన్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు, ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహం, ఎన్నికల కార్యాచరణ, నాయకుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.

# కప్పపహాడ్‌లో వైభవంగా దుర్గామాత ఉత్సవాలు

## తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు

## పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



**ఇబ్రహీంపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 22):** ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ దుర్గామాత ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. జై శ్రీరామ్ యూత్, దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి గీత రాములయ్య, మాజీ సర్పంచ్ బూడిద సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ పలుపు రమేష్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, బీజేపీ సీనియర్ నాయకుడు ఉడుతల నర్సింహా గౌడ్ పాల్గొన్నారు.

# 21 రోజుల్లో 2400 కోట్ల మద్య విక్రయాలు

**హైదరాబాద్, అక్టోబరు 22, పెన్ పవర్:** తెలంగాణలో దసరా పండుగ సీజన్‌లో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఎక్సైజ్ శాఖ గణాంకాల ప్రకారం 21 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా రూ. 2,454.51 కోట్ల విలువైన మద్యంఅమ్ముడైంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే అమ్మకాల విలువ 37.02 శాతం పెరిగింది. బీర్ల విక్రయాలు 30.37 లక్షల కేసులకు చేరగా.. గత ఏడాదితో పోలిస్తే 8.82 లక్షల కేసులు అదనంగాఅమ్ముడయ్యాయి. బీర్ల అమ్మకాల్లో 40.93 శాతం.. మద్యం విక్రయాల్లో 29.80 శాతం వృద్ధి నమోదైంది. అక్టోబర్ 19న ఒక్కరోజే రూ. 303.40 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా పండుగ సీజన్ మద్యం వ్యాపారానికి భారీ ఊతమిచ్చింది. అక్టోబర్ మొదటి 19 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ. 2,054.51 కోట్ల విలువైన మద్యం విక్రయాలు నమోదుఅయ్యాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే అమ్మకాల విలువ 37.02 శాతం పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా బీర్ల విక్రయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించగా..అక్టోబర్ 19వ తేదీన ఒక్కరోజే రూ. 303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడవడం గమనార్హం.తెలంగాణ ఎక్సైజ్ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. 2026 అక్టోబర్ 1వ తేదీ నుంచి 21వ తేదీవరకు తెలంగాణలో మద్యం అమ్మకాల విలువ రూ. 2,454.51 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో నమోదైన విక్రయాలతో పోలిస్తే ఈసారి 37.02 శాతం వృద్ధి నమోదైంది. పండుగల నేపథ్యంలోమద్యం కొనుగోళ్లు పెరగడం ఈ గణాంకాల్లో ప్రతిబింబిస్తోంది. ఈ నెల ప్రారంభంలో అమ్మకాలు కొంత నెమ్మదిగా సాగినప్పటికీ.. రెండో వారం నుంచి విక్రయాలు భారీగా పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి.

# రెట్టింపైన కూరగాయల దిగుబడి...



**హైదరాబాద్, అక్టోబరు 22, పెన్ పవర్:**
ఎల్ నినో ఎఫెక్ట్, సాగు నీటి కష్టాల వేళ తెలంగాణ వ్యవసాయ రంగంలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు పత్తి, వరి, కంది పంటలకే ఎక్కువగా పరిమితమైన వికారాబాద్ జిల్లా రైతులుఇప్పుడు కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత జిల్లాలో రికార్డు స్థాయిలో కూరగాయల సాగు చేపడుతున్నారు. వానాకాలం, యాసంగి సీజన్లను కలిపి ఈసారి సుమారు 75 వేల ఎకరాల్లో కూరగాయలు పండించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న కూరగాయల డిమాండ్, సాగుకు అనుకూలమైన భూములు, ప్రభుత్వరాయితీలు ఈ మార్పునకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని మొయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్, శంషాబాద్ తదితర మండలాల్లో కూరగాయలు,పూల సాగు విస్తృతంగా జరిగేది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వ్యవసాయానికి అనుకూలమైన భూములు ఉండటంతో నగరానికి అవసరమైన తాజా ఉత్పత్తులు పెద్దఎత్తున సరఫరా అయ్యేవి. అయితేకాలక్రమంలో స్థిరాస్తి వ్యాపారం విస్తరించడంతో వ్యవసాయ భూముల వినియోగంలో మార్పులు వచ్చాయి. దీంతో కూరగాయలు, పూల సాగు గణనీయంగా తగ్గిపోయింది. వికారాబాద్ జిల్లా ఏర్పడిన తర్వాత అక్కడి రైతులు సుమారు ఐదు లక్షల ఎకరాల సాగు విస్తీర్ణంలో ప్రధానంగా పత్తి, వరి, కంది పంటలను పండించేవారు. నవాబ్‌పేట, మోమిన్‌పేట ప్రాంతాలు మినహా ఇతర మండలాల్లో కూరగాయలు, ఆకుకూరలు, పూలను ఎక్కువగా కుటుంబ అవసరాల కోసమే సాగుచేసేవారు.ప్రస్తుతం పరిస్థితి మారుతోంది. ఈ వానాకాలంలో జిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా.. వరి, కంది పంటలు కూడా విస్తృతంగా సాగవుతున్నాయి. వీటి తర్వాత కూరగాయల సాగు ఎక్కువగా సాగవుతోంది. హైదరాబాద్ నగర జనాభాకు అవసరమైన కూరగాయలు శివారు ప్రాంతాలతోపాటు ఉమ్మడినల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఆశించిన స్థాయిలో సరఫరా కావడం లేదు. ఈ నేపథ్యంలో రాజధానికి 70 నుంచి 100 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వికారాబాద్ జిల్లాలో కూరగాయల ఉత్పత్తినిపెంచేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. నగర మార్కెట్లకు సమీపంగా ఉండటం వల్ల పంటలను త్వరగా తరలించేందుకు తాజాదనాన్ని కాపాడేందుకు అవకాశం ఉండటం కూడా సాగు విస్తరణకుదోహదపడుతోంది.మరోవైపు ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు రైతులకు ఊతమిస్తున్నాయి. నీటి కుంటలు, పందిళ్ల ఏర్పాటుకు 50 శాతం, డ్రిప్ పరికరాలకు70 నుంచి 90 శాతం వరకు రాయితీలు అందుతున్నాయి. తోటల ఏర్పాటుకు అవసరమైన నారు మొక్కలు, విత్తనాలను కూడా రాయితీపై సరఫరా చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 120 నర్సరీలు ఏర్పాటవగా, ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల నుంచి నాణ్యమైన నారును తెప్పించి రైతులకు అందిస్తున్నాయి. నాణ్యమైన విత్తనాలు, నారు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలుచేపడుతున్నారు.జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణం పెరుగుతుండటంతో ఉద్యానశాఖ అధికారులు కూడా ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. రాష్ట్రస్థాయి అధికారులు నెలలో ఒకటి, రెండు సార్లు జిల్లాలో పర్యటిస్తూ రైతులతో మాట్లాడి సమస్యలు, అవసరాలను తెలుసుకుంటున్నారు. కొడంగల్, పరిగి, దోమ తదితర ప్రాంతాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులను హైదరాబాద్‌కు తరలించేందుకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం, ఉద్యాన పంటల హబ్ ఏర్పాటు చేయడం వంటి ప్రణాళికలు సాగు విస్తరణకు మరింత ఊతమివ్వనున్నాయి.గత మూడు దశాబ్దాలుగా జిల్లాలో ఏటా 15 వేల నుంచి 20 వేల ఎకరాల్లో మాత్రమే కూరగాయలు సాగయ్యేవి. అయితే, 2026-27 వానాకాలంలోనే 44,610 ఎకరాల్లో సాగు చేపట్టడం గమనార్హం. యాసంగి సీజన్‌లో మరో 32 వేల ఎకరాల్లో కూరగాయలుపండించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ లక్ష్యాలు నెరవేరితే హైదరాబాద్ మార్కెట్లకు స్థానికంగా కూరగాయల సరఫరా పెరగడంతోపాటు, వికారాబాద్ రైతులకు ఆదాయ వనరులు విస్తరించే అవకాశంఉంది.

# మహానగరాల్లో భారీగా పెరుగుతున్న అద్దెలు

**హైదరాబాద్, అక్టోబరు 22, పెన్ పవర్:**
దేశంలోని ప్రముఖ ఐటీ, వాణిజ్య మహానగరాలైన హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ఉద్యోగులు, వలస కుటుంబాలకు అద్దె ఇళ్ల నిర్వహణ ఓ పెద్ద పీడకలగా మారుతోంది. కరోనాఅనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలు తొలగిపోయి, దాదాపు అన్ని ప్రైవేట్, ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రమ్ ఆఫీస్ ను తప్పనిసరి చేయడంతో ఒక్కసారిగా అద్దె ఇళ్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఇదే అవకాశంగా భావించిన ఇంటి యజమానులు అడ్డగోలుగా అద్దెలు పెంచేయడమే కాకుండా, సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో భారీగా నిధులు దండుకుంటున్నారు.హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, కొండాపూర్,మాదాపూర్, తెల్లాపూర్ వంటి ఐటీ కారిడార్లలో సాధారణ ఫ్లాట్లకు కూడా గతంలో కంటే 30 నుంచి 50 శాతం వరకు అద్దెలు పెంచేశారు. ఇక బెంగళూరు పరిస్థితి మరింత దారుణంగా మారింది. అక్కడరెండు లేదా మూడు నెలల అద్దెను డిపాజిట్‌గా తీసుకోవడానికి బదులుగా, ఏకంగా 6 నుంచి 10 నెలల అద్దెను ముందస్తు అడ్వాన్స్ లేదా సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించాలని యజమానులు నిబంధనలువిధిస్తున్నారు. ఒక్క ఇల్లు అద్దెకు తీసుకోవాలంటేనే లక్షల్లో అడ్వాన్స్ సొమ్ము సిద్ధం చేసుకోవాల్సి రావడం సగటు మధ్యతరగతి ఐటీ ఉద్యోగి బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది.కేవలం డిపాజిట్లు మాత్రమేకాకుండా, ఖాళీ చేసి వెళ్లే సమయంలో ఇంటి యజమానులు చేసే మెయింటెనెన్స్ కోతలు, డిపాజిట్ సొమ్మును తిరిగి ఇవ్వకుండా వేధించే ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. చిన్నచిన్న కారణాలు చూపిస్తూడిపాజిట్‌లో సగానికి పైగా సొమ్మును కట్ చేసుకోవడం, పెయింటింగ్, గీతలు పడ్డాయంటూ వేలల్లో



కోతలు విధించడంపై సోషల్ మీడియా వేదికగా అద్దెదారులు తమ ఆవేదనను వెళ్లగక్కుతున్నారు.ప్రభుత్వాలు తగిన అద్దె నియంత్రణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్లే యజమానుల రాక్షసానందం, ఏకపక్ష వైఖరి హద్దులు దాటుతోందని వినియోగదారుల హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి.ఐటీ ఉద్యోగులు తమ జీతంలో దాదాపు 40 శాతం కేవలం అద్దెలకే వెచ్చించాల్సి వస్తోందని, దీనివల్ల పొదుపు చేసుకునే అవకాశమే లేకుండా పోతోందని ఆందోళన చెందుతున్నారు.

పెరుగుతున్న అద్దెలు,అన్యాయమైన సెక్యూరిటీ డిపాజిట్ల ధోరణిని అరికట్టేందుకు ఐటీ కారిడార్లలో టెనెన్సీ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని, యజమానులు ఏకపక్షంగా అద్దెలు పెంచకుండా గరిష్ఠ పరిమితి విధించాలని ఐటీసంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

# సొంత పార్టీ గెలుపుపై అపనమ్మకం ?

**హైదరాబాద్, అక్టోబరు 22, పెన్ పవర్:**
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మహా గర్జన భారీ బహిరంగ సభ వేదిక ఆకస్మికంగా హైదరాబాద్ నుంచి నవంబర్ 1న ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానానికి మారింది.తొలత ఈ జాతీయ స్థాయి శక్తి ప్రదర్శనను తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా నిర్వహించాలని భావించినప్పటికీ, అనూహ్యంగా వ్యూహాన్ని మార్చుకుని జాతీయ రాజధాని వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అడుగులు వేసింది. దీంతో తెలంగాణలోని గ్రామస్థాయి సర్పంచ్‌ల నుంచి శాసనసభ్యులు, ఎంపీలు , మంత్రుల దాకా అధికార యంత్రాంగం, పార్టీ కేడర్ అంతా హస్తిన బాట పట్టాల్సిన పరిస్థితిఏర్పడింది. ఈ భారీ తరలింపు బాధ్యతను ఏఐసీసీ నేరుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ భుజస్కంధాలపై మోపడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గామారింది.ముందుగా అనుకున్నట్లుగా హైదరాబాద్‌లో ఈ సభను నిర్వహించకుండా చివరి నిమిషంలో వెనక్కి తగ్గడం వెనుక బలమైన రాజకీయ, ఆత్మరక్షణ కారణాలు ఉన్నాయనే ప్రచారం జోరందుకుంది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్న తరుణంలో.. స్వయంగా తమ సొంత పాలన సాగుతున్న రాజధానిలోనే జాతీయ స్థాయి నిరసన లేదా ఆందోళన సభను నిర్వహిస్తే, అదివిపక్షాలకు బలమైన రాజకీయ అస్త్రంగా మారే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. "అధికారంలో ఉండి కూడా హైదరాబాద్‌లో సభ పెడుతున్నారంటే మీ ప్రభుత్వ గెలుపుపై మీకే నమ్మకం లేదా?"అని బీఆర్ఎస్, బీజేపీలు ప్రశ్నించే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ అధిష్టానం ఈ వెనకడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు గడుస్తున్న సమయంలో క్షేత్రస్థాయిలో రైతుల ఎల్ నినో నష్టపరిహారం, పవర్ ట్రూ-అప్ ఛార్జీల వడ్డన , మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై ప్రజల నుంచి వ్యక్తమవుతున్న అసంతృప్తి కూడా ఈ నిర్ణయంపై ప్రభావంచూపినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో సభ పెడితే జనసమీకరణలో ఏమాత్రం లోటుపాట్లు జరిగినా, లేదా ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందని విపక్షాలు ట్రోల్ చేసినా అది పీసీసీ విజయంపైనే పెనుసందేహాలను రేకెత్తిస్తుంది. అందుకే, అధికారంలో ఉన్న సొంత గడ్డపై ఎలాంటి రిస్క్ తీసుకోకుండా సభను నేరుగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి తరలించడమే సురక్షితమైన మార్గమని భావించారు. ఢిల్లీరామ్‌లీలా మైదాన్‌లో జరగనున్న ఈ మహా గర్జన కు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను సైతం సమీకరిస్తుండటంతో, దీని ప్రాధాన్యత జాతీయ స్థాయికి చేరింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలు,దర్యాప్తు సంస్థల దుర్వినియోగం , నిరుద్యోగం వంటి అంశాలపై ఏఐసీసీ సమరశంఖం పూరిస్తోంది. ఈ క్రమంలోనే దక్షణాది నుంచి ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ నుంచి భారీ ఎత్తునజనసమీకరణ చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఏఐసీసీ భారం మోపింది. తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌ను హస్తినకు తరలించే బాధ్యతను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగాపర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రం నుంచి ప్రతి నియోజకవర్గం నుంచి ప్రత్యేక రైళ్లు, బస్సులు ఏర్పాటు చేసి పదివేల మందికి పైగా ద్వితీయ శ్రేణి నేతలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లను ఢిల్లీకి తరలించేందుకు రూట్ మ్యాప్‌సిద్ధం చేశారు. మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు కచ్చితంగా తమ అనుచరగణంతో ఢిల్లీలో హాజరవ్వాలని ఇప్పటికే అంతర్గత ఆదేశాలు జారీ అయ్యాయి. దీనివల్ల హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన భారాన్నిఢిల్లీ తరలింపు ద్వారా భుజాన వేసుకున్నట్లయిందిహైదరాబాద్ సభ రద్దు వెనుక సొంత ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకునే డిఫెన్సివ్ వ్యూహం ఉన్నప్పటికీ, ఢిల్లీలో జాతీయ స్థాయి పవర్ షో ద్వారా రేవంత్ రెడ్డిసర్కార్ తన పట్టును అధిష్టానానికి నిరూపించుకోవడానికి ఇది ఒక అవకాశంగా మారింది. సొంత రాజధానిలో సభ పెట్టి ఉంటే వచ్చే విమర్శల నుంచి తప్పించుకున్న కాంగ్రెస్, ఇప్పుడు హస్తినలో ఏస్థాయిలో జన సమీకరణ చేసి తన శక్త్యనుయుక్తులను నిరూపించుకుంటుందో నవంబర్ 1 నాటి మహా గర్జన స్పష్టం చేయనుంది.

# డంపింగ్ యార్డ్ విముక్తి కోసం

# ఈటెల యాక్షన్ ప్లాన్... 27 నుంచి పాదయాత్ర

**హైదరాబాద్, అక్టోబరు 22, పెన్ పవర్:**
జవహర్‌నగర్ డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర చేపట్టనున్నారు. ఈనెల 23న డంపింగ్ యార్డు బాధితులతో.. 25నమేధావులు, పర్యావరణవేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న దుర్వాసన, గాలి-నీటి కాలుష్యం, చెత్త నిల్వలు, మిథేన్ ఉద్గారాలపై స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రత్యామ్నాయ చెత్త నిర్వహణ కేంద్రాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రజారోగ్య భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలన్న డిమాండ్ ఈ పాదయాత్రతో మరింత బలపడే అవకాశంఉంది.హైదరాబాద్‌లో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపుపై పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేసేందుకు బీజేపీ సీనియర్ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ రెడీ అయ్యారు. ఏళ్ల తరబడి దుర్వాసన, కాలుష్యం, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు మద్దతుగా ఈ నెల 27వ తేదీ నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. డంపింగ్ యార్డును అక్కడి నుంచి మరో ప్రాంతానికితరలించాలన్న డిమాండ్‌తో ఈ పాదయాత్ర కొనసాగనుంది. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఎంపీ ఈటల రాజేందర్ అడుగులువేస్తున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై కార్యాచరణ రూపొందించేందుకు ఈటల రాజేందర్ ముందుగా బాధితులతో సమావేశం కానున్నారు.ఈ నెల 23వ తేదీన స్థానిక ప్రజలతో సమావేశమైవారి సమస్యలు, అభిప్రాయాలను ఈటల తెలుసుకోనున్నారు. ఆ తర్వాత ఈ నెల 25వ తేదీన డంపింగ్ యార్డు ప్రాంతంలోనే మేధావులు, పర్యావరణవేత్తలు, బాధితులతో రౌండ్‌టేబుల్ సమావేశంనిర్వహించనున్నట్లు వెల్లడించారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న మిథేన్ వాయువు, పరిసర ప్రాంతాల్లో కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ఈ సమావేశాల్లో చర్చించే అవకాశంఉంది. స్థానికుల అభిప్రాయాలు, నిపుణుల సూచనల ఆధారంగా పాదయాత్ర రూట్ మ్యాప్, ఇతర వివరాలను ప్రకటించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.జవహర్‌నగర్



డంపింగ్ యార్డు సమస్య కొత్తదేమీ కాదు. హైదరాబాద్ నగరంలో రోజూ ఉత్పత్తి అయ్యే చెత్తలో గణనీయమైన భాగాన్ని ఇక్కడికి తరలిస్తున్నారు. చెత్త నిల్వలు పెరిగిపోవడం, వ్యర్థాల నిర్వహణ,దుర్వాసన, గాలి-నీటి కాలుష్యంపై చుట్టుపక్కల నివాస ప్రాంతాల ప్రజలు చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు ప్రభావం జవహర్‌నగర్‌కే పరిమితం కాకుండా దమ్మాయిగూడ, నాగారంంటి పరిసర ప్రాంతాలపైనా పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యర్థాల నుంచి వెలువడే కలుషిత ద్రవాలు, భూగర్భ జలాల నాణ్యతపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.దుర్వాసన కారణంగా రోజువారీ జీవనం ఇబ్బందిగా మారుతోందని, కాలుష్య సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డును మరో ప్రాంతానికితరలించాలన్న డిమాండ్‌ను ఈటల రాజేందర్ తన పాదయాత్ర ప్రధాన అంశంగా తీసుకున్నారు. అయితే తరలింపు సాధ్యాసాధ్యాలు, ప్రత్యామ్నాయ ప్రాంతం ఎంపిక, చెత్త నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లువంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాల్సి ఉంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు చర్చలోకి రావడానికి మరో ప్రధాన కారణం అక్కడి నుంచి వెలువడుతున్న మిథేన్ వాయు ఉద్గారాలపైవచ్చిన పరిశోధన నివేదికలుగా పేర్కొంటున్నారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజెల్స్ (యూసీఎల్ఏ)కు సంబంధించిన 'స్టాప్ మిథేన్ ప్రాజెక్ట్' పరిశోధనలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డునుంచి అధిక మోతాదులో మిథేన్ విడుదలవుతున్నట్లు అంచనా వేసినట్లు ప్రచురిత కథనాలు వెల్లడించాయి.

ఆ నివేదికకు సంబంధించిన వివరాల ప్రకారం.. ఇక్కడ గంటకు సుమారు 5.9 టన్నుల మిథేన్ విడుదలవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలించిన డంపింగ్ యార్డుల్లోజవహర్‌నగర్ నాలుగో స్థానంలో ఉన్నట్లు కూడా ఆ కథనాలు పేర్కొన్నాయి. మిథేన్ ఒక శక్తిమంతమైన గ్రీన్‌హౌస్ వాయువు. వాతావరణ మార్పులను వేగవంతం చేయడంలో దీనికి కీలక పాత్ర ఉంది. చెత్తకుళ్లిపోయే సమయంలో వెలువడే మిథేన్‌ను సమర్థంగా సేకరించడం, నియంత్రించడం, వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం పర్యావరణ పరిరక్షణలో ముఖ్యమైన చర్యలుగా ఉన్నాయి. డంపింగ్ యార్డునుంచి వెలువడే వాయువులపై నిరంతర పర్యవేక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే కాలుష్య నివేదికలు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.జవహర్‌నగర్ డంపింగ్ యార్డు విస్తీర్ణం సుమారు393.54 ఎకరాలుగా.. ఇక్కడ 1994 నుంచి చెత్తను డంప్ చేస్తున్నట్లు అందిన వివరాలు సూచిస్తున్నాయి. ప్రారంభంలో రోజుకు 2,500 నుంచి 3 వేల టన్నుల చెత్త వచ్చేదని.. ప్రస్తుతం ఆపరిమాణం 8 వేల నుంచి 10 వేల టన్నుల వరకు చేరినట్లు కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. ఇక్కడ సుమారు 1.4 కోట్ల టన్నుల పాత చెత్త పేరుకుపోయినట్లు కూడా ప్రచురిత కథనాల్లో ప్రస్తావించారు. చెత్తనిల్వల ఎత్తు సముద్ర మట్టానికి 614 మీటర్లకు చేరిందని.. ఇది గోల్కొండ కోట ఎత్తును మించిందని ఆ కథనాలు పేర్కొన్నాయి.

# యాంటీ బీజేపీ స్టాండ్ తో వైసీపీ



**విశాఖపట్టణం అక్టోబరు 22, పెన్ పవర్:**
వైసీపీ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో గళం విప్పనుందని తెలుస్తోంది. వైసీపీ ధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం రేపుతున్నాయి. తాము కేంద్ర ఎన్నికల కమిషన్ నియామకంలో ఎన్డీఏప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు మద్దతిచ్చి తప్పు చేశామని జగన్ చెప్పడాన్ని బట్టి ఇక ఢిల్లీపై పోరుకు జగన్ సిద్ధమయినట్లు కనిపిస్తుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్డీయే నేతృత్వంలోని బీజేపీప్రభుత్వానికి గతంలో కొన్ని బిల్లుల విషయంలో మద్దతు ఇవ్వడంపై విచారం వ్యక్తం చేశారు. అయితే, ఆయన నేరుగా బీజేపీకి క్షమాపణలు చెప్పలేదు, కానీ కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకబిల్లు-2023 విషయంలో నాడు ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి పెద్ద తప్పు చేశామని వ్యాఖ్యానించారు. దీంతో వైసీపీకి, బీజేపీకి ఇప్పుడు మరింత దూరం పెరిగిందని చెప్పొచ్చు. పార్టీ 2024ఎన్నికలలో ఓటమి పాలయినా జగన్ పార్టీ బీజేపీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి బిల్లుకు మద్దతిచ్చింది. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక సవరణ బిల్లుకు తాము మద్దతు ఇవ్వడం పొరపాటని జగన్ అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు ద్వారా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ని నియామక కమిటీ నుంచి తొలగించి, ఆ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చారు. దీనికివైఎస్సార్‌సీపీ మద్దతు ప్రకటించింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై, ఓటర్ల జాబితాల సవరణపై దేశవ్యాప్తంగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జగన్ స్పందించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలపై
ప్రజల్లో నమ్మకం కలగాలంటే మళ్లీ పాత నియామక పద్ధతినే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కమిటీలో ఉండేలా పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.తాము గతంలో కేంద్రానికి కేవలం అంశాల వారీగామాత్రమే మద్దతు ఇచ్చామని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందని వైసీపీ నేతలు స్పష్టం చేస్తున్నారు.... అయితే జగన్ కాంగ్రెస్‌నేతృత్వం వహిస్తున్న ఇండియా కూటమిలో భాగస్వామిగా మారతారని మాత్రం అనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే కాంగ్రెస్ జగన్ కు ప్రధాన శత్రువు. అందుకే దానికి దూరంగా ఉండే అవకాశాలే ఎక్కువఉన్నాయి. అలాగని బీజేపీకి కూడా దగ్గరయ్యే ఛాన్సులు లేవు. ప్రస్తుతం పార్లమెంటులో ఏదైనా కీలకమైన బిల్లుల విషయంలో జగన్ పార్టీ ఇటు మద్దతు, అటు వ్యతిరేకత తెలపకుండా వాకౌట్ చేసేఅవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరొకవైపు తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీ బీజేపీ, కాంగ్రెస్ కు వ్యతిరేకంగా తృతీయ కూటమిని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఉంది. అందులో భాగంగా జగన్ తో డీఎంకే నేతలు సంప్రదింపులు జరిపితే కొంత వరకూ ఆ కూటమిలో చేరే అవకాశముంది. మొత్తం మీద జగన్ దారి ఎటన్నది రాజకీయంగా చర్చనీయాంశమైంది. రానున్న
కాలంలో దీనిపై పూర్తి స్థాయిలో క్లారిటీ రానుంది.రాజకీయా

# వైసీపీ ‘సెల్ఫ్ గోల్’ వ్యూహం !

**విజయవాడ, అక్టోబరు 22, పెన్ పవర్:**
విజయవాడ మేయర్ ఎన్నికల పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యూహం ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా ఉంది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో ఎలాగైనా చిచ్చు పెట్టాలనే కుతంత్రంతో..ఎన్నికల బరిలో ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకి వైసీపీ సోషల్ మీడియా, ద్వితీయ శ్రేణి నేతలు పరోక్షంగా పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఈ ఎన్నికను ఎప్పటిలాగే పాత సామాజిక సమీకరణాలైన కమ్మ వర్సెస్ కాపు పోరుగా మార్చేయాలని చూస్తూ, ప్రధాన పోటీ వంగవీటి వర్సెస్ ఏబీవీ అన్నట్లుగా ఒక కృత్రిమ వాతావరణాన్ని సృష్టించేందుకు తాపత్రయపడుతున్నారు.కూటమి ఐక్యతను దెబ్బతీసి, కాపు-కమ్మ ఓట్లను చీల్చడం ద్వారా కూటమిలో రాజకీయ అగాధాన్ని సృష్టించాలనే కుయుక్తితోనే వైసీపీ ఈ పరోక్ష ప్రచారానికి తెరతీసింది.ఈ వికృత రాజకీయం నడుపుతున్న
క్రమంలో వైసీపీ నాయకత్వం ఒక కీలకమైన ప్రాథమిక వాస్తవాన్ని పూర్తిగా విస్మరిస్తోంది. బరిలో స్వయంగా తమ పార్టీ తరపున అధికారిక అభ్యర్థి ఒకరు పోటీలో ఉన్నారన్న సంగతినే తాడేపల్లి వర్గాలుగాలికొదిలేశాయి. సొంత అభ్యర్థి గెలుపు కోసం వ్యూహాలు రచించి, క్షేత్రస్థాయిలో పార్టీ ఓటర్లను ఏకం చేయాల్సిన వైసీపీ.. ప్రత్యర్థి కూటమిని దెబ్బకొట్టే ఏకైక అజెండాతో స్వతంత్రంగా బరిలో ఉన్న ఏబీవీనిభుజానకెత్తుకోవడం వారి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావుపై తప్పుడు కేసులు బనాయించి, నిరంతరం వేధించిన వైసీపీ నేతలే.. నేడు
రాజకీయ ప్రయోజనాల కోసం ఆయనకు అనుకూలంగా నెరేటివ్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు.క్షేత్రస్థాయి రాజకీయ సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. వైసీపీ పన్నిన ఈ వల చివరకు వారికేఉచ్చుగా మారే స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కూటమి వర్గాల్లో కమ్మ, కాపు సామాజిక వర్గాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్లంతా పూర్తి సమన్వయంతో కూటమి అభ్యర్థి వంగవీటి వెంటే ఏకతాటిపై నిలబడుతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ఓటు బ్యాంకు అత్యంత పటిష్టంగా ఉండటంతో.. ఎంతటి కుల రాజకీయాలు రేపినా కూటమి ఓట్లలో చీలిక తెచ్చే అవకాశమే లేదనితేలిపోయింది. కానీ, వైసీపీ చేస్తున్న పరోక్ష ప్రచారం వల్ల ఆ పార్టీకి చెందిన సంప్రదాయ ఓటర్లు, క్యాడర్ తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.సొంత పార్టీ నాయకత్వమే పరోక్షంగా ఏబీవీకి ప్రాధాన్యంఇస్తుండటంతో.. వైసీపీ అభ్యర్థిపై నమ్మకం కోల్పోయిన ఆ పార్టీ కేడర్, ద్వితీయ శ్రేణి ఓటర్లు వైసీపీని కాదని నేరుగా ఏబీవీ వైపు మళ్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంటే కూటమి ఓట్లను చీల్చాలనుకున్న వైసీపీ పన్నాగం బూమరాంగ్ అయి.. చివరకు వైసీపీ సొంత ఓటు బ్యాంకే ఏబీవీ ఖాతాలోకి వెళ్లి, ఆ పార్టీ అభ్యర్థి డిపాజిట్ కూడా గల్లంతయ్యే దుస్థితి దాపురిస్తోంది. కూటమి ఓట్లన్నీసంపూర్ణంగా వంగవీటికే దక్కనుండగా.. ఇటు వైసీపీ ఓట్లు రెండుగా చీలిపోయి, ఏబీవీకి దక్కే పరోక్ష మద్దతుతో వైసీపీ సొంత చేతులతోనే తన గొయ్యి తాను తవ్వుకుంటున్న సెల్ఫ్ గోల్ వ్యవహారంగా మారుతోంది.

# సిక్కోలులో విచిత్రం...టీడీపీ అభ్యర్దే..వైసీపీ మేయర్

**శ్రీకాకుళం, అక్టోబరు 22, పెన్ పవర్:**
శ్రీకాకుళం టీడీపీ నేత గుండా లక్ష్మి దేవి పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెకు గత ఎన్నికల్లో టిక్కెట్ నిరాకరించారు. కూటమి ప్రభుత్వంలో తను ఆశించిన ప్రాధాన్యత దక్కకపోవడం,పొత్తులో భాగంగా మేయర్ స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో అసంతృప్తికి గురయ్యారు. అదే సమయంలో వైసీపీ నుంచి ఆమెకు మేయర్ ఆఫర్ వచ్చింది. మేయర్ టిక్కెట్ ఇస్తామని ఆశపెట్టడంతో పార్టీమారాలని నిర్ణయించుకున్నారు.సుమారు 40 ఏళ్ల పాటు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయకత్వం వరకు టీడీపీ అభివృద్ధి కోసం తన కుటుంబం అంకితమై పనిచేసిందని, అలాంటి పార్టీని ఇప్పుడు వీడాల్సిరావడం ఎంతో బాధగా ఉందని గుండ లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త, దివంగత మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ అడుగుజాడల్లో నడుస్తూ శ్రీకాకుళంలో పార్టీని కంటికి రెప్పలాకాపాడుకుంటూ వచ్చిన తనకు, కీలకమైన సమయంలో తగిన గుర్తింపు లభించలేదని ఆమె వాపోయారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన తమను కాదంటూ స్థానికంగా కొందరు వ్యూహాత్మకంగాఅణగదొక్కాలని చూశారని, ఈ అవమానాల భారాన్ని మోయలేకే పార్టీ వీడేందుకు సిద్ధమయ్యామని ఆమె తన సన్నిహితులు, అనుచరుల వద్ద ఆవేదన వెళ్లగక్కినట్లు తెలుస్తోంది.శ్రీకాకుళం మాజీ మంత్రి,వైసీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు రంగంలోకి దిగి గుండ లక్ష్మీదేవిని పార్టీలోకి ఆహ్వానించడంతో పాటు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా ఆమెను బరిలో దింపేందుకు రంగం సిద్ధం
చేశారు. నగరంలో గుండ కుటుంబానికి ఉన్న బలమైన పట్టును, సామాజికవర్గ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల ఖర్చంతా పార్టీయే భరిస్తుందని హామీ ఇవ్వడంతో.. గుండ లక్ష్మీదేవి వైసీపీకండువా కప్పుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. త్వరలోనే ఆమె తన అనుచరులతో విస్తృత సమావేశం నిర్వహించి అధికారికంగా ఫ్యాన్ పార్టీ గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది.

### విజయనగరంలో దెబ్బకు సిక్కోలులో రివెంజ్

స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట ఉత్తరాంధ్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనును తమ పార్టీలో చేర్చుకోవడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి టీడీపీ షాకిచ్చింది. మజ్జి శ్రీను పార్టీ మారడం విజయనగరం జిల్లాలో వైసీపీకి గట్టి షాక్ అని చెప్పొచ్చు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఆయనకు అనుచరగణం ఉంది. మజ్జి శ్రీనుతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు కూడా టీడీపీలోకి వెళ్లారు. 2019 ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో జగన్ పార్టీ క్లీన్‌స్వీప్ చేయడంలో ఈయన కీలక పాత్ర పోషించారు. పార్టీలో చేరగానే ఆయనకు అరకు లోక్ సభ టీడీపీ అబ్జర్వర్‌గా బాధ్యతలుఅప్పగించారు.మజ్జి శ్రీనును చేర్చుకోవడం ద్వారా విజయనగరం జిల్లాలో వైసీపీని టీడీపీ దెబ్బకొడితే.. గుండ ఫ్యామిలీని తమవైపు తిప్పుకోవడం ద్వారా తెలుగుదేశం పార్టీకి శ్రీకాకుళంలో రివర్స్ షాక్
ఇవ్వడానికి వైసీపీ రెడీ అవుతోంది.శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి టీడీపీకి రాజీనామా చేసి.. వైసీపీలో చేరబోతున్నారు. తెలుగు దేశం పార్టీతో గుండ ఫ్యామిలీకి 40 ఏళ్ల అనుబంధం ఉంది.1982లో ఎన్టీఆర్ ఆహ్వానం మేరకు ఆమె భర్త గుండ అప్పల సూర్యనారాయణ టీడీపీలో చేరారు. అప్పల సూర్యనారాయణ వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మంత్రిగానూ పనిచేశారు. 1985, 1989, 1994, 1999ల్లో ఆయన శ్రీకాకుళం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2004, 2009 ఎన్నికల్లో ధర్మాన ప్రసాద రావు చేతిలో ఆయన ఓడిపోయారు.2014 ఎన్నికల్లో అప్పల సూర్యనారాయణ సతీమణి లక్ష్మీదేవి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో ఆమె ఓటమిపాలవగా.. 2024 ఎన్నికల్లో ఆమెకు టికెట్ కేటాయించలేదు. అప్పలసూర్యనారాయణ అనుచరుడిగా వ్యవహరించిన గోండు శంకర్‌కు టీడీపీ టికెట్ దక్కగా, ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు.2026 జనవరి 12న అప్పల సూర్యనారాయణ కన్నుమూశారు. శ్రీకాకుళంలో రెండు చోట్ల ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని తన కుమారులు చంద్రబాబు నాయుణ్ని కలిసి కోరారని.. పార్టీ అధినేత అంగీకరించినా, విగ్రహం ఏర్పాటు చేయనీయలేదని లక్ష్మీదేవి వాపోయారు. 40 ఏళుగాపార్టీలో ఉంటున్న తమను అవమానాలకు గురి చేస్తున్నారని, తట్టుకోలేకే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆమె ప్రకటించారు.గుండ లక్ష్మీదేవి తన అనుచరులతో కలిసి వైఎస్సార్సీపీలోచేర బోతున్నారని ధర్మాన ప్రసాద రావు ఇప్పటికే బహిరంగంగా ప్రకటించారు. 50 వేల మంది అనుచరులతో ఆమె వైసీపీలోకి రాబోతున్నారన్నారు. గుండ లక్ష్మీదేవి ధర్మాన బ్రదర్స్‌కు వరుసకు సోదరిఅవుతారు. టీడీపీలో గుండ ఫ్యామిలీ అసంతృప్తితో ఉన్న విషయాన్ని గమనించిన ధర్మాన ఆమెను వైసీపీలోకి ఆహ్వానించారని తెలుస్తోంది. గుండ లక్ష్మీదేవి వైసీపీలో చేరితే ఆమెకు మేయర్ టికెట్ఇస్తామని.. ఖర్చు మొత్తం తామే భరిస్తామని ధర్మాన హామీ ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కోర్టు కేసు కారణంగా శ్రీకాకుళం కార్పొరేషన్ ఎన్నికలు ఇప్పుడు జరగడం లేదు. అంతేకాదు 2029ఎన్నికల్లో ఆమె చిన్నకుమారుడు గుండ విశ్వనాథ్‌కు శ్రీకాకుళం ఎంపీ టికెట్ కూడా ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.శ్రీకాకుళం మేయర్ రేసులో వైసీపీ తరపున గుండ లక్ష్మీదేవి నిలబడితే.. కూటమి అభ్యర్థికి గట్టిపోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళంలో గుండ ఫ్యామిలీకి మంచి పట్టు ఉంది. మరోవైపు స్థానిక సంస్థలఎన్నికల్లో కూటమి సీట్ల పంపకాల్లో భాగంగా శ్రీకాకుళం మేయర్ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. టీడీపీ ఓటు బ్యాంక్ పూర్తిగా జనసేనకు బదిలీ అవుతుందా అనేది ఒక ప్రశ్న. అలాగే గుండ లక్ష్మీదేవివెంట ఆమె అనుచరగణం కూడా పార్టీ మారితే.. టీడీపీ ఓటు బ్యాంకుకు కూడా గండిపడుతుంది. ఈ రెండూ జనసేన అభ్యర్థికి పడే ఓట్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది.అంటే విజయనగరంలో వైసీపీకిటీడీపీ షాకిస్తే.. జగన్ పార్టీ దానికి శ్రీకాకుళం బదులు తీర్చుకోనుందన్నమాట. ఈ రెండు పార్టీల వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ఉత్తరాంధ్ర రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అయితే ఈ పరిణామాలు
శ్రీకాకుళం మేయర్‌గా పోటీ చేయనున్న జనసేనను టెన్షన్ పెట్టే అవకాశం ఉంది.




# సాయివర్షితకు ఏకంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు

**కడప, అక్టోబరు 22,పెన్ పవర్:**
ఒక్క ఉద్యోగం సాధించడానికే కష్టపడుతున్న ఈ రోజుల్లో.. ఆ యువతి వరుసగా ఆరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. తొలి ప్రయత్నం సక్సెస్ కాకపోయినా మళ్లీ కష్టపడి చదివి అనుకున్నదిసాధించారు కడప జిల్లా పులివెందులకు చెందిన చిదిగే సాయి వర్షిత అనిలాదేవి, గురుదత్త దంపతుల రెండో కుమార్తె చిదిగే సాయి వర్షిత పులివెందులలో టెన్త్ వరకు చదివారు.. అనంతరం ఇంటర్మీడియట్
హైదరాబాద్ ఎన్టీఆర్ జూనియర్ కాలేజీలో పూర్తి చేశారు. అనంతరం విశాఖపట్నంలోని దామోదరం సంజీవయ్య సెంట్రల్ లా యూనిర్శిటీలో చదివారు.. ఆమె న్యాయశాస్త్రంలో నాలుగు గోల్డ్ మెడల్స్‌సాధించారు.సాయి వర్షిత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యారు.. 2024లో మొదటిసారి స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ పరీక్ష రాశారు. కానీ ప్రిలిమ్స్‌కు ఎంపికైనా మెయిన్స్‌లో సెలక్ట్ కాలేదు. ఓటమి నుంచిపాఠాలు నేర్చుకుని మళ్లీ కష్టపడి చదివారు. ఆ వెంటనే సాయి వర్షితకు కేంద్ర న్యాయశాఖలో వరుసగా ఉద్యోగాలు వచ్చాయి. సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ కోఆపరేటివ్ ఆఫీసర్, జూనియర్ అకౌంటెంట్, టెక్నికల్ క్లర్క్ పోస్టులు దక్కాయి. సాయి వర్షిత అక్కడితో ఆగలేదు.. కేంద్రం ప్రభుత్వంలో ఇంకా మంచి ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివారు.సాయి వర్షిత ఎస్ఎస్‌సీ సీజీఎల్ పరీక్షకు ప్రిపేర్ అయ్యారు.. ఈ పోస్టులు మొత్తం 412 ఉంటే.. దేశవ్యాప్తంగా ఏకంగా 28లక్షల15వేల445 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 13.77 లక్షల మంది పరీక్షరాగాయ.. సాయి వర్షితకు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్‌లో రీసెర్చ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించారు. ఆమె ఈ నెల 19న బెంగళూరులో కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే నుంచి నియామక పత్రం అందుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యేవారు ముందుగా ఓ టారట్? పెట్టుకోవాలంటున్నారు సాయి వర్షిత. అన్ని అంశాలను పరిశీలించి.. సబ్జెక్టువారీగా చదవాలని సూచిస్తున్నారు. ఒక ప్రణాళిక ప్రకారం చదివితేఉద్యోగం సాధించొచ్చంటున్నారు. ఒకవేళ ఏదైనా వైఫల్యం ఎదురైతే సమీక్షించుకుని ముందుకు సాగాలంటున్నారు.

# దసరా రికార్డులు...18 లక్షల దర్శనాలు.. 36 లక్షల లడ్డూలు

**విజయవాడ, అక్టోబరు 22,పెన్ పవర్:** విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయ్. దసరా మహోత్సవాల సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం భారీగా భక్తులుతరలివచ్చారు. లడ్డూ ప్రసాదం విక్రయాల్లో సరికొత్త రికార్డును నమోదు చేశాయి. దుర్గమ్మ దర్శనార్థం వచ్చిన లక్షల మంది భక్తులకు ఎటువంటి కొరత రాకుండా దేవాదాయ శాఖ కమిషనర్ పర్యవేక్షణతోదేవస్థానం పకడ్బందీ ప్రణాళికతో లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచింది.ఉత్సవాలు ప్రారంభమైన అక్టోబర్ 11 నుంచి అక్టోబర్ 21 దసరా మరుసటి రోజువరకూ భక్తుల రద్దీ ఇలా ఉందిశరన్నవరాత్రిఉత్సవాల్లో భాగంగా 10 రోజులలో మొత్తం 15,05,359 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోగా.. అక్టోబర్ 21 రాత్రి 7 గంటల సమయానికి సుమారు 1,55,000 మంది భక్తులుదర్శనం చేసుకున్నారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 11 రోజుల్లో కనకదుర్గమ్మను దర్శించుకున్న భక్తుల సంఖ్య 18,60,359 కి చేరింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లలోపటిష్టమైన ఏర్పాట్లు, మంచినీరు, ప్రసాదం పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. భక్తులు దేవస్థాన నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా దర్శనాలు పూర్తి చేసుకుంటున్నారు.ఈ ఏడాది దసరాశరన్నవరాత్రి మహోత్సవాల్లో లడ్డూ ప్రసాదం విక్రయాల్లో సరికొత్త రికార్డు...10 రోజుల్లో రికార్డు స్థాయిలో 30,69,048 లడ్డూల విక్రయం జరిగింది. ఈ సంఖ్య గతేడాది కన్నా 7.49 లక్షలు అధికం.ఇక 12వ రోజైన సాయంత్రం 6:00 గంటల వరకు 5,08,676 లడ్డూలు విక్రయం జరిగింది. ఇప్పటివరకూ విక్రయించిన లడ్డూల సంఖ్య 35,77,724. భక్తుల రద్దీకి అనుగుణంగాఎలాంటి కొరత లేకుండా నిరంతరాయంగా లడ్డూ ప్రసాదం అందిస్తున్నారు దేవస్థానం అధికారులు.

## దేవరగట్టులో రక్తసిక్తమైన బన్నీ ఉత్సవం

**కర్నూలు పెన్ పవర్:**
దసరా తరువాత జరిగే దేవరగట్టు బన్నీ ఉత్సవాలు రక్తసిక్తంగా మారాయి. బన్నీ జైత్రయాత్రలో భక్తుల మధ్య కర్రల సమరం నడిచింది. రింగులు తొడిగిన కర్రలతో పరస్పరం దాడులు జరుపుకున్నారు.
అల్లరిమూకలు గాల్లోకి కాగడాలు విసిరాయి. ఈ సారి ఉత్సవంలో 80 మందికి గాయాలు అయినట్లు పోలీసులు నిర్ధారించారు. అందులోఎనిమిది మంది పరిస్థితి విషమంగా వుంది

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం..

## నలుగురు భవాని భక్తులు మృతి

**కాకినాడపెన్ పవర్:**
కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి వద్ద జాతీయ రహదారి-16పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.విజయనగరం జిల్లా నుంచి విజయవాడకు వెళ్తున్న భవాని మాలధారుల బస్సు , మరమత్తులకోపం నిలిచిపోయింది.టీ తాగేందుకు రోడ్డు పక్కకు వెళ్లిన భక్తులను స్కార్పియో కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి గాయాలు అయ్యాయి. మృతులంతావిజయనగరం జిల్లా డెంకాడ గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# యనమల ముందుజాగ్రత్త.. తప్పిన పెను ప్రమాదం

**విజయవాడ, అక్టోబరు 22,పెన్ పవర్:** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఛాతీలో అసౌకర్యంగా ఉండటంతో గురువారం ఉదయం కాకినాడ ట్రస్ట్ ఆస్పత్రిలో ఆయన చేరారు. పరిస్థితిని గమనించిన వైద్యులు సత్వరమే వైద్యం అందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని చెబుతున్నారు. అయితే 48 గంటల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే ఉండాలని చెబుతుండటంతో యనమల అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే తన ఆరోగ్య సమస్యను గుర్తించి సకాలంలో ఆసుపత్రికి రావడం వల్ల యనమలకు ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. ఆస్పత్రిలో చేరిన వెంటనే యాంజియోగ్రామ్ నిర్వహించామని, అనంతరం పరిస్థితిని బట్టి యాంజియోప్లాస్టీ చేశామని యనమలకు వైద్యం చేసిన డాక్టర్ రామకృష్ణ మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ, గుండె సంబంధిత చికిత్స కావడంతో మరో 48 గంటల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.
చాతీఔఅటఅఝశ్రీ ×త్వశ్రీఅస్త్రవఅషెవ బంవంగుండె రక్తనాళాల్లో (కరోనరీ ఆర్టరీస్) పూడికలు లేదా బ్లాక్‌లు ఏమైనా ఉన్నాయో లేదో పరిశీలించడానికి చేసే వైద్య పరీక్షనే యాంజియోగ్రామ్ అంటారు. గుండె నొప్పులు, ఛాతిలో అసౌకర్యం లేదా గుండె సంబంధిత సమస్యల లక్షణాలు ఉన్నప్పుడు రక్తనాళాల పరిస్థితిని స్పష్టంగా తెలుసుకోవడానికి ఈ పరీక్ష సహాయపడుతుంది. ఎక్స్-రే టెక్నాలజీ, ప్రత్యేక డై సాయంతో గుండె నరాల్లో రక్తప్రసరణ ఎలా ఉందో డాక్టర్లు ఈ పరీక్ష ద్వారా గుర్తిస్తారు. ఇక యాంజియోగ్రామ్ పరీక్షలో రక్తనాళాల్లో అడ్డంకులు లేదా పూడికలు ఉన్నట్లు తేలితే, వాటిని తొలగించి రక్తప్రసరణను పునరుద్ధరించడానికి యాంజియోప్లాస్టీ చేస్తారు. గుండెపోటు రాకుండా నివారించడానికి లేదా రక్తనాళాల్లోని పూడికలను సరిచేసి గుండెకు సక్రమంగా రక్తం అందేలా చేయడానికి ఈ చికిత్స అత్యంత కీలకం.
ఎటువంటి గుండె సమస్యలైనా సకాలంలో గుర్తించి ఆసుపత్రికి వెళ్లడం ప్రాణాలను కాపాడుకోవడంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. యనమల రామకృష్ణుడు విషయంలోనూ అదే జరిగిందని చెబుతున్నారు. ముందస్తుగా లక్షణాలను గుర్తించి వెంటనే ఆసుపత్రిని ఆశ్రయించడం వల్ల వైద్యులు క్షణం కూడా ఆలస్యం చేయకుండా అవసరమైన పరీక్షలు నిర్వహించి, సకాలంలో యాంజియోప్లాస్టీ చేయగలిగారు. దీనివల్ల పెద్ద ప్రమాదం తప్పిందని, ఆయన ప్రస్తుతం కోలుకుంటున్నారని వైద్యులు ధైర్యం చెప్పారు.వయసురీత్యా సీనియర్ సిటిజన్లు గుండె సంబంధిత సమస్యలు రాకుండా కొన్ని కీలకమైన ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం చాలా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా బీపీ, షుగర్, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్ వంటి సాధారణ పరీక్షలు చేయించుకోవడం, నూనె పదార్థాలు తగ్గించి పీచు పదార్థాలు ఉండే ఆహారం తీసుకోవడం మంచిదని అంటున్నారు. అలాగే, వైద్యుల సలహా మేరకు తేలికపాటి నడక లేదా యోగా చేయడం, మానసిక ఒత్తిడికి దూరంగా ఉండటం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని చెబుతున్నారు. ఛాతిలో నొప్పి, ఆయాసం, గుండె దడ వంటి చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలి తప్ప ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

*Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965*

## హైతీలో గ్యాంగ్‌ల చెరలో సాల్వడార్ సైనికులు




హైతీలో గ్యాంగ్‌ల చెరలో ఉన్న తమ దేశానికి చెందిన నలుగురు విమానయాన సాంకేతిక నిపుణులను రక్షించేందుకు సైనిక చర్య ప్రారంభించినట్లు సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలె బుధవారం ప్రకటించారు. వారిని సజీవంగా, ఎలాంటి గాయాలు లేకుండా అప్పగించాలని గ్యాంగ్ నేతలను హెచ్చరించారు. లేకపోతే మరింత తీవ్రంగా స్పందించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.మూడు రోజుల క్రితం హైతీలోని గ్యాంగ్‌లు ఓ సాయుధ వాహనంపై కాల్పులు జరిపాయి. అంతర్జాతీయ గ్యాంగ్ అణచివేత దళం హైతీలో కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత చోటుచేసుకున్న తొలి భారీ దాడి ఇదే. పోర్ట్-ఓ-ప్రిన్స్‌లోని క్రోయిక్స్-డెస్-బొకెట్స్ పరిధిలో సాంటో ప్రాంతంలో మంటల్లో చిక్కుకున్న ఆ వాహనం నుంచి బయటకు వచ్చిన నలుగురు సాల్వడార్ సైనికులు అప్పటి నుంచి కనిపించడం లేదు.హైతీ గ్యాంగ్ నేతలను ఉద్దేశించి బుకెలె సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించారు. అపహరణకు గురైన నలుగురిని సజీవంగా, క్షేమంగా అప్పగించాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే అపహరణకు ముందు పరిస్థితులు ఎలా ఉన్నాయో మళ్లీ అలాగే ఉంటాయని పేర్కొన్నారు. లేకపోతే మరింత శక్తిమంతమైన ఆపరేషన్ చేపడతామని హెచ్చరించారు.

**‘ఖాళీ బెదిరింపులుగా భావించొద్దు’**

“ఈ రోజు జరిగిన దాడి.. ఆ నలుగురు బందీలను సజీవంగా విడుదల చేయకపోతే రాబోయే చర్యలతో పోలిస్తే చాలా చిన్నది. మా హెచ్చరికలను ఉత్తుత్తి బెదిరింపులుగా భావించొద్దు” అని బుకెలె ఎక్స్‌లో రాశారు. సొంత దేశంలోని గ్యాంగ్‌లపై కఠిన చర్యలతో అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది.అయితే తదుపరి చర్యలను సాల్వడార్ భద్రతా బలగాలు చేపడతాయా? హైతీ బలగాలు లేదా అంతర్జాతీయ దళాలు రంగంలోకి దిగుతాయా? అన్నది వెంటనే స్పష్టం కాలేదు. కాల్పుల్లో ధ్వంసమైన కిటికీలున్న సాయుధ వాహనాలు పొగ మధ్య నుంచి వెళ్తున్న వీడియోను బుకెలె తన పోస్టులో పంచుకున్నారు.నలుగురు విమానయాన సాంకేతిక నిపుణుల అపహరణ తమకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని హైతీ ప్రభుత్వం బుధవారం సాయంత్రం ప్రకటించింది. ప్రధానమంత్రి కార్యాలయంలో సమావేశం నిర్వహించి, కొనసాగుతున్న చర్యలను సమీక్షించినట్లు తెలిపింది. గ్యాంగ్ అణచివేత దళంతో సమన్వయంతో కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలపై చర్చించినట్లు వెల్లడించింది.అపహరణకు గురైన సైనికులను విడిపించేందుకు అవసరమైన వనరులన్నింటినీ సమీకరిస్తున్నట్లు హైతీ ప్రభుత్వం పేర్కొంది. అయితే ఆ నలుగురు సజీవంగా ఉన్నారనే సమాచారం తమకు అందిందా? అన్నది అధికారులు వెల్లడించలేదు. అంతర్జాతీయ గ్యాంగ్ అణచివేత దళం ప్రతినిధి కూడా ఈ ఘటనపై వివరాలు కోరుతూ పంపిన సందేశానికి వెంటనే స్పందించలేదు.

**వైద్య తరలింపులే ప్రధాన విధి...**

హైతీలో తమ దేశ మిషన్‌లో ఉన్నవారు పైలట్లు, సాంకేతిక సిబ్బంది మాత్రమేనని బుకెలె తెలిపారు. గాయపడిన వారిని వైద్య చికిత్స కోసం తరలించడం వారి ప్రధాన విధి అని, యుద్ధం చేయడం కాదని పేర్కొన్నారు.ఐక్యరాజ్యసమితి మద్దతుతో పనిచేస్తున్న అంతర్జాతీయ దళాలు ఆదివారం దాడి జరిగిన ప్రాంతంలో గ్యాంగ్‌లతో ఇంకా పోరాడుతున్నాయి. ఆ ప్రాంత ప్రజలు ఇళ్లలోనే ఉండాలని భద్రతా బలగాలు హెచ్చరించాయి.సాల్వడార్ సైనికులపై దాడికి పాల్పడింది ఎవరో ఇప్పటివరకు ఏ గ్యాంగ్ ప్రకటించలేదు. మరోవైపు, దశాబ్దానికి పైగా విరామం తర్వాత తొలిసారిగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు హైతీ సిద్ధమవుతోంది. దేశ రాజధాని పోర్ట్-ఓ-ప్రిన్స్‌లో దాదాపు 70 శాతం ప్రాంతం గ్యాంగ్‌ల నియంత్రణలో ఉన్నట్లు అంచనా.

**2,000 మందికి పైగా అంతర్జాతీయ సిబ్బంది...**

హైతీలో గ్యాంగ్‌లను అణచివేసేందుకు ఏర్పాటైన అంతర్జాతీయ దళంలో చాద్, జమైకా, గ్వాటెమాలాతో పాటు సాల్వడార్ కూడా భాగస్వామిగా ఉంది. ప్రస్తుతం ఈ దళంలో 2,000 మందికి పైగా సిబ్బంది హైతీలో పనిచేస్తున్నారు. సాయుధ గ్యాంగ్‌లను నిర్వీర్యం చేసేందుకు 2025లో ఐక్యరాజ్యసమితి తొలుత 5,550 మంది భద్రతా సిబ్బందితో పాటు 50 మందికి పైగా పౌర సిబ్బందిని పంపేందుకు అనుమతించింది.అక్టోబర్ ప్రారంభంలో ఈ దళంలో తమ సాయుధ బలగాల భాగస్వామ్యాన్ని మరో ఏడాది పొడిగిస్తూ సాల్వడార్ చట్టం తీసుకొచ్చింది. మునుపటి ఉత్తర్వుల్లో వైద్య తరలింపులకే పరిమితమైన మిషన్ పరిధిని విస్తరిస్తూ, అవసరాలకు అనుగుణంగా పౌర, సైనిక సిబ్బందిని నియమించేందుకు కూడా ఈ చట్టం అనుమతించింది.ఈ బహుళజాతి దళం గడువును ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కనీసం మరో ఆరు నెలలు, అంటే 2027 మార్చి వరకు పొడిగించింది.ఇటీవలి సంవత్సరాల్లో హైతీలో గ్యాంగ్ హింస కారణంగా దాదాపు 15 లక్షల మంది తమ నివాసాలను విడిచిపెట్టారు. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం, 2026 జనవరి నుంచి సెప్టెంబరు మధ్య వరకు 5,700 మందికి పైగా మరణించారు లేదా గాయపడ్డారు. ఇదే సమయంలో 230 మందికి పైగా అపహరణకు గురయ్యారు.సాయుధ వాహనంపై దాడి జరిగిన ప్రాంతం చెన్ మెచాన్, విటెల్‌హోమ్ ఇన్నోసెంట్ నేతృత్వంలోని క్రేజ్ బరియే, లాన్మో సాంజూ నేతృత్వంలోని 400 మావోజో గ్యాంగ్‌ల ఆధీనంలో ఉంది. ఈ రెండు గ్యాంగ్‌ల నేతలపై ఐక్యరాజ్యసమితి, అమెరికా ఆంక్షలు విధించాయి.

## ఫ్రాన్స్‌లో నిరసనల చరిత్ర.. హింసకు దారితీస్తున్న ఆందోళనలు

ఋుతీఅం : ఫ్రాన్స్‌లో ప్రజలు తమ హక్కుల కోసం వీధుల్లోకి రావడం కొత్తేమీ కాదు. ఇంధనంపై అధిక పన్నులను వ్యతిరేకిస్తూ పసుపు రంగు జాకెట్లు ధరించి ర్యాలీలు నిర్వహించారు. మెరుగైన ధరలు, ఆదాయం కోసం రైతులు వందలాది ట్రాక్టర్లతో పారిస్‌లోని షాంప్స్ ఎలీసీ వీధిలో ప్రదర్శనలు చేపట్టారు. పర్యాటకుల నిర్వహణను మెరుగుపర్చాలని కోరుతూ మ్యూజియం సిబ్బంది సమ్మె చేసి ప్రపంచంలో అత్యధిక మంది సందర్శించే లూవ్ర్ మ్యూజియాన్ని మూసివేయించారు.ఫ్రాన్స్‌లో బహిరంగ నిరసనలు ఆ దేశ సంస్కృతిలో భాగమైపోయాయి. 1792లో రూపొందించిన జాతీయ గీతం ‘లా మార్సెలైజ్’లోనూ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమష్టి బాధ్యతను ప్రస్తావించారు. అయితే ఈ నెలలో కొన్నేళ్లుగా చూడనంత హింసాత్మకంగా నిరసనలు సాగడం, పోలీసులు కఠినంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది. జీవన వ్యయం పెరగడం, పాఠశాలల్లో పరిస్థితులు మెరుగుపర్చాలని కోరుతూ లక్షలాది మంది శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహిస్తుండగా.. హింసాత్మక ఘటనలు వాటిని పక్కదారి పట్టిస్తున్నాయి.శనివారం ఒక్కరోజే ఫ్రాన్స్‌లోని పలు నగరాల్లో అల్లర్లకు పాల్పడిన వారిలో కనీసం 2,400 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఆందోళనకారులు పోలీసులతో ఘర్షణలకు దిగారు. కార్లకు నిప్పుపెట్టారు. ప్రభుత్వ భవనాల్లోకి చొరబడ్డారు. దుకాణాలను లూటీ చేశారు. చారిత్రక నగర పాలక సంస్థ భవనం మంటల్లో చిక్కుకుంది. రానున్న రోజుల్లో మరిన్ని నిరసనలు జరిగే అవకాశం ఉంది.“ఫ్రాన్స్ ప్రజలు తమ దేశానికి ఇలా ఎలా చేయగలుగుతున్నారు?” అని అధ్యక్ష పదవి నుంచి వైదొలగనున్న ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆదివారం ప్రశ్నించారు. విధ్వంసాన్ని ఏ కారణంతోనూ సమర్థించలేమని అన్నారు. “మనందరికీ కోపం, సిగ్గు కలుగుతున్నాయి” అని వ్యాఖ్యానించారు.అయితే ఫ్రాన్స్ చరిత్రను పరిశీలిస్తే.. అక్కడి ప్రజల నిరసన సంస్కృతి కొన్నిసార్లు హింసాత్మకంగా మారిన సందర్భాలు కనిపిస్తాయి. 1789లో రాచరికాన్ని కూలదోసిన విప్లవ సమయంలో రాజు లూయీ శ౦×, రాణి మేరీ ఆంటొనెట్‌లకు ఉరిశిక్ష విధించడం ఇందుకు ఉదాహరణ.

**విప్లవం నుంచి మొదలైన నిరసనల సంప్రదాయం...**

ఫ్రెంచ్ విప్లవం ఆధునిక పౌర ఉద్యమాల సంప్రదాయానికి పునాది వేసిందని చరిత్రకారులు చెబుతున్నారు. మార్పు తీసుకురావడానికి ఓటు వేయడం ఒక్కటే మార్గం కాదని, ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలపడం కూడా ముఖ్యమనే భావన అక్కడ బలంగా నాటుకుపోయింది. పాలకులు ప్రజల మాట వినేలా చేయడం, స్వేచ్ఛను కాపాడుకోవడం నిరసనల ప్రధాన ఉద్దేశాలుగా మారాయి. చిన్న వయసులోనే ఉద్యమాల్లో పాల్గొనడం తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయంగా భావిస్తారు. నిరసన తెలిపే హక్కుకు రాజ్యాంగ రక్షణ కూడా ఉంది.“సమష్టి గుర్తింపును, రాజకీయ సమాజాన్ని నిర్మించుకోవడానికి నిరసనలు ఒక మార్గం” అని బోర్డోలోని ఫ్రెంచ్ నేషనల్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్‌లో రాజకీయ శాస్త్ర విభాగ పరిశోధన డైరెక్టర్ మగాలీ డెల్లా సుడ్డా చెప్పారు.విప్లవం తర్వాత ఫ్రాన్స్ చరిత్ర నిరసనలు, సంస్కరణలతోనే సాగిపోలేదు. ప్రజా తిరుగుబాట్లు, ప్రభుత్వ అణచివేత, ఉద్యమాలు, పాలకుల రాయితీలు ఇలా చక్రంలా కొనసాగాయి. కొన్ని సందర్భాల్లో ఈ పోరాటాలు విషాదాంతమయ్యాయి. 1871లో కొత్తగా ఏర్పడిన ‘పారిస్ కమ్యూన్’ అనే నగర పాలనా వ్యవస్థపై ప్రభుత్వ బలగాలు దాడి చేశాయి. ఈ ఘటనలో వేలాది మంది చనిపోయినట్లు చరిత్రకారులు చెబుతున్నారు.మరోవైపు ప్రజా ఉద్యమాలు ఫలితాలను కూడా సాధించాయి. 1968లో విద్యార్థుల ఆందోళనలు, దేశవ్యాప్త సమ్మెతో ప్రభుత్వం దిగివచ్చింది. కనీస వేతనాన్ని పెంచడం వంటి రాయితీలను ప్రకటించింది.ఇటీవలి కాలంలో ‘యెల్లో వెస్ట్స్’ (పసుపు రంగు జాకెట్లు) ఉద్యమం ఇంధన పన్నుల పెంపు ప్రతిపాదనకు వ్యతిరేకంగా మొదలైంది. ఆ తర్వాత జీవన వ్యయం, అసమానతలు వంటి సమస్యలపైనా ఆందోళన విస్తరించింది. 2018, 2019లో జరిగిన కొన్ని ప్రదర్శనల్లో కార్ల దహనం, దుకాణాల దోపిడీ, పోలీసులతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. శాంతియుతంగా సాగాల్సిన ర్యాలీలను కొందరి హింసాత్మక చర్యలు దెబ్బతీయడం అక్కడ కొత్తేమీ కాదు.ఇటీవల విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు కూడా విద్యారంగ సమస్యల నుంచి ఇతర అంశాలకు విస్తరించాయి. దుకాణాల దోపిడీ, పోలీసులతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

# వానలు పడనున్నాయా? భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయా?




ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో నేడు వానలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడతాయని కూడా తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ఏర్పడటంతోనే ఈ రకమైన అంచనాకు వాతావరణ శాఖ అధికారులు వచ్చారు. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి తేలిక పాటి వానలు, భారీ నుంచి అతి భారీ వర్షాలు మరికొన్ని చోట్ల పడే ఛాన్స్ ఉందని కూడా వాతావరణ శాఖ అధికారులు అలెర్ట్ చేశారు. బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల సూచన చేసింది. తమిళనాడులో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని, మరోవైపు ఉత్తరాంధ్ర వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో వానలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

**తెలంగాణలో చెదురుమదురు వానలు...**

తెలంగాణలో నేడు రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరియు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించాయి.నేడు అక్కడక్కడా వర్షాలు తగ్గుముఖం పట్టి పొడి వాతావరణం ఏర్పడుతుంది.పగటిపూట ఉష్ణోగ్రతలు సుమారు 32డిగ్రీల నుంచి 33 డిగ్రీల వరకు, రాత్రివేళల్లో 21 డిగ్రీల నుంచి 23 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉంది.ఆకాశం పాక్షికంగా మేఘావృతమై లేదా తేలికపాటి గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో నేడు, రేపు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉందని పేర్కొంది.

**నేడు ఏపీలో వానలు...**

ఆంధ్రప్రదేశ్ లో నేడు వానలు పడతాయని అమరావతి వాతావరణశాఖ తెలిపింది. ఉత్తరాంధ్ర మరియు కోస్తాంధ్రలోని కొన్ని జిల్లాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా మేఘాలుపట్టి వర్షం పడే సూచనలు ఉన్నాయి.కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం ఉండవచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. పోలవరం, కోనసీమ, మార్కాపురం జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరుతో పాటు తిరుపతి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశముందని, మరొకవైపు తమిళనాడు, కేరళ, కర్ణాటకలలో భారీ వర్షాలు ఇప్పటికే పడుతున్నాయి. అయితేబంగాళాఖాతంలో అల్పపీడనం తుపాను గా మారే అవకాశముందని, అయితే దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని చెప్పింది.

# వర్షం కోసం మేఘాల వేట

నెలల తరబడి కరువు కారణంగా ఎండిపోయిన మొక్కజొన్న పంట పొలాలపై నుంచి విక్టర్ టోరెస్ చిన్న విమానాన్ని నడుపుతున్నారు. హోండురాస్‌లోని ఎత్తైన పర్వత ప్రాంతాల్లో ఆయన మేఘాల కోసం వెతుకుతున్నారు.“ఇక్కడ దట్టంగా మేఘాలు కనిపిస్తున్నాయి” అని చెబుతూ డ్యాష్‌బోర్డుపై ఉన్న మ్యాప్‌ను చూపించారు. విమానాన్ని ఒక్కసారిగా మలుపు తిప్పి ముదురు బూడిద రంగులో ఉన్న మేఘాల వైపు తీసుకెళ్లారు.ఆయన వెనుక కూర్చున్న సాంకేతిక నిపుణుడు పెద్ద లోహపు ట్యాంక్‌లోని నాబ్‌ను తిప్పారు. ట్యాంక్ నుంచి పసుపు రంగులోని సిల్వర్ అయోడైడ్ రేణువులు శబ్దం చేస్తూ ఆకాశంలోకి వెదజల్లాయి. ఈ ప్రక్రియనే ‘క్లౌడ్ సీడింగ్’ (కృత్రిమ వర్షం) అంటారు. తగినంత వర్షం కురిపించి, పంటలను కాపాడాలన్న లక్ష్యంతో హోండురాస్ ప్రభుత్వం ఈ ప్రయోగానికి దిగింది. అయితే ఇది ఫలిస్తుందో లేదో చెప్పలేని ప్రయత్నమే.ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని అస్తవ్యస్తం చేస్తున్న ఎల్‌నినో ప్రభావం.. సముద్రాలు వేడెక్కడం వల్ల మరింత పెరిగింది. దీంతో మెక్సికో దక్షిణ ప్రాంతం నుంచి పనామా వరకు విస్తరించిన మధ్య అమెరికా డ్రై కారిడార్‌లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్వాటెమాలా, హోండురాస్, ఎల్ సాల్వడార్, నికరాగ్వాలోని పొడి అడవుల ప్రాంతాల్లో కరువు ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. మొక్కజొన్న, బీన్స్ పంటలు ఎండిపోవడంతో ఆహారం కోసం రైతు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. పశువులు చనిపోతున్నాయి. మరికొందరు వాటిని అమ్ముకుంటున్నారు. కాఫీ తోటలు ఎండిపోతుండగా, రొయ్యల సాగులోనూ ఉత్పత్తి తగ్గిపోయింది.“కుటుంబాలు రోజుకు ఒకటి లేదా రెండు పూటలే తింటున్నాయి. ఆహారం కోసం పశువులు, పనిముట్లు వంటి వాటిని కూడా అమ్ముకుంటున్నాయి. బతుకుదెరువు కోసం ఇతర మార్గాలను వెతుక్కుంటున్నాయి” అని ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యూఎఫ్‌పీ) తరఫున సహాయ పంపిణీని సమన్వయం చేస్తున్న అనిబాల్ జునిగా చెప్పారు. హోండురాస్ రాజధాని టెగుసిగల్పకు ఉత్తరంగా 90 నిమిషాల ప్రయాణ దూరంలో ఉన్న పర్వత గ్రామం న్యూవా కాన్సెప్షన్‌లో ఆయన పనిచేస్తున్నారు. ఆ గ్రామంలో సుమారు 250 మంది నివసిస్తున్నారు.ఎల్‌నినో ప్రభావం 2027 వరకు కొనసాగవచ్చని అంచనా వేస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఐదు కోట్ల మంది తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొనే ప్రమాదం ఉందని డబ్ల్యూఎఫ్‌పీ చెబుతోంది. ఈ ప్రభావం ఎక్కువగా పడే ప్రాంతాల్లో మధ్య అమెరికా కూడా ఉంది.




**ఖరీదైన ప్రయోగం.. కృత్రిమ వర్షంపై సందేహాలు...**

సాధారణ సంవత్సరంలోనే హోండురాస్‌లో ప్రతి ఐదుగురిలో ఒకరు ఏదో స్థాయిలో ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో వర్షం కురిపించేందుకు 20 విమాన ప్రయాణాల కోసం మెక్సికోకు చెందిన ఓ సంస్థకు ప్రభుత్వం 7.5 లక్షల డాలర్లు చెల్లించింది.అయితే కృత్రిమ వర్షంపై వాతావరణ నిపుణులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలిక కరువుకు ఇది పరిష్కారం కాదని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కొందరు రైతులు వాతావరణాన్ని మార్చేందుకు ప్రయత్నించడాన్ని దేవుడి పనిలో జోక్యం చేసుకోవడంగా భావిస్తున్నారు.“ఇదొక ప్రయోగం మాత్రమే. ఈ 7.5 లక్షల డాలర్లను సాగునీటి ప్రాజెక్టుకు లేదా నీటి నిల్వ కోసం రిజర్వాయర్ నిర్మాణానికి ఖర్చు చేసి ఉంటే పేద రైతులకు మరింత ప్రయోజనం కలిగేది. పంటలకు ఆ నీటిని ఉపయోగించుకునే అవకాశం ఉండేది” అని హోండురాస్ జాతీయ స్వయంప్రతిపత్తి విశ్వవిద్యాలయంలో సైన్స్ విభాగం మాజీ డీన్, వాతావరణ నిపుణుడు నబిల్ కావాస్ అన్నారు.ప్రభుత్వం చేపట్టిన అనేక వాతావరణ మార్పుల నివారణ చర్యల్లో క్లౌడ్ సీడింగ్ కూడా ఒకటని హోండురాస్ వ్యవసాయ శాఖ ప్రతినిధి జోస్ ఫ్రాన్సిస్కో ఒర్డోనెజ్ చెప్పారు. అంతర్జాతీయ సహాయ సంస్థలతో కలిసి సాగునీటి వ్యవస్థలను బలోపేతం చేయడం, నీటి నిల్వ కేంద్రాలను నిర్మించడం, తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆహారం, ఎరువులు, విత్తనాలు అందించడం వంటి కార్యక్రమాలను కూడా చేపడుతున్నట్లు తెలిపారు.ఇటీవల కొంతకాలం మేఘాలు కమ్ముకోవడం, వర్షాలు కురవడంతో కృత్రిమ వర్షం ప్రయోగానికి అవకాశం లభించిందని ఒర్డోనెజ్ చెప్పారు. మళ్లీ కరువు తీవ్రం కాకముందే ఆ నీటిని ఉపయోగించుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.ఈ ప్రయోగం వల్ల కీలక ప్రాంతాల్లో అంచనా వేసిన వర్షపాతంతో పోలిస్తే 20 నుంచి 60 శాతం వరకు వర్షం పెరిగిందని ఆయన తెలిపారు. ఈ పెరుగుదలను మరింత విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అయితే గతంలో ఇలాంటి కరువు పరిస్థితుల్లో హోండురాస్ చేపట్టిన క్లౌడ్ సీడింగ్ కార్యక్రమం వల్ల వర్షపాతం 10 శాతం కంటే తక్కువగానే పెరిగిందని కావాస్ గుర్తుచేశారు.

**వర్షం కంటే బావులు తవ్విస్తే మేలంటున్న రైతులు...**

కార్లోస్ అల్బెర్టో హెర్నాండెజ్ రోజులో ఎక్కువ సమయం తనకు, భార్యకు తిండి దొరుకుతుందా లేదా అన్న ఆందోళనతోనే గడుపుతున్నారు.న్యూవా కాన్సెప్షన్‌లో తమకున్న చిన్న బీన్స్ పొలంపైనే ఈ 81 ఏళ్ల రైతు దంపతులు ఆధారపడి జీవిస్తున్నారు. డ్రై కారిడార్‌లోని చాలా మంది రైతుల మాదిరిగానే హెర్నాండెజ్ కూడా సాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసుకునే స్తోమత లేకపోవడంతో వర్షంపైనే ఆధారపడుతున్నారు. ఏడాదికి రెండుసార్లు పంట పండించుకునేందుకు ఆకాశం వైపు చూస్తుంటారు.ఈ వేసవిలో హోండురాస్ అధికారులు వరుసగా కరువు హెచ్చరికలు జారీ చేశారు. అదే సమయంలో హెర్నాండెజ్ తన ఏడాది తొలి పంట ఎండిపోవడాన్ని నిస్సహాయంగా చూశారు.“ఆహారం కొనుక్కునే స్తోమత మాకు లేదు. మేం పండించుకున్నదే తిని బతుకుతాం. నీరు లేకపోతే మాకు ఏమీ మిగలదు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది కరువు వల్ల హెర్నాండెజ్ వంటి రైతులు తమ పంటల్లో 80 నుంచి 90 శాతం వరకు నష్టపోయారని ఒర్డోనెజ్ అంచనా వేశారు.ప్రపంచ ఆహార కార్యక్రమం ఏర్పాటు చేసిన కేంద్రం వద్దకు వందలాది మందితో కలిసి హెర్నాండెజ్ కూడా వచ్చారు. ఆహారాన్ని మరుసటి రోజుకు దాచుకోవాలనే ఉద్దేశంతో చాలా రాత్రులు పస్తులతోనే గడిపినట్లు చెప్పారు. డబ్ల్యూఎఫ్‌పీ నిధులతో, హోండురాస్ ప్రభుత్వ సమన్వయంతో గురువారం అందిన ఆహార సరుకులే తమ గ్రామానికి వచ్చిన తొలి సహాయమని తెలిపారు.అయితే క్లౌడ్ సీడింగ్ వల్ల తమకు పెద్దగా ప్రయోజనం ఉండదని హెర్నాండెజ్ అభిప్రాయపడ్డారు. వర్షం పడినా, పడకపోయినా పంటలు పండించుకునేలా బావులు తవ్వించేందుకు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**మధ్య అమెరికా అంతటా కరువు ప్రభావం...**

తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని నివారించేందుకు ఎల్ సాల్వడార్ ప్రభుత్వం ఆరు నెలల అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. గ్వాటెమాలా కూడా పేద ఆదివాసీ సమాజాల్లో ఆకలి సమస్యను తగ్గించేందుకు అత్యవసర చర్యలకు ఆమోదం తెలిపింది. ఇందులో ప్రధాన ఆహార ధాన్యాలను సుంకాలు లేకుండా దిగుమతి చేసుకునే అవకాశం కల్పించడం కూడా ఉంది.నికరాగ్వాలో ప్రభుత్వం సమాచారంపై కఠిన నియంత్రణలు విధిస్తోంది. అక్కడి నుంచి ప్రవాసంలో ఉన్న ప్రతిపక్ష నేతలు అత్యవసర పరిస్థితిని ప్రకటించకపోవడాన్ని, ముందస్తు కార్యాచరణ ప్రణాళిక లేకపోవడాన్ని విమర్శించారు. దీనిపై వ్యాఖ్యానించాలని కోరినా నికరాగ్వా ప్రభుత్వం స్పందించలేదు.క్లౌడ్ సీడింగ్ ప్రారంభం కావడానికి ముందే వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇటీవల కురిసిన వర్షాలు రైతుల్లో కొంత ఆశను నింపాయి. హెర్నాండెజ్ తన పొలంలో బీన్స్ మొలకలను నాటారు. మరిన్ని వర్షాలు కురిస్తే డిసెంబరు నాటికి వాటి నుంచి ఆహారం లభించే అవకాశం ఉందని ఆశిస్తున్నారు.అయితే ఎల్‌నినో ప్రభావం ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ అంచనా వేస్తోంది. అది మరింత బలపడి గత రికార్డులను అధిగమించే అవకాశం ఉందని అమెరికా జాతీయ వాతావరణ సేవా విభాగం తెలిపింది. డ్రై కారిడార్‌లో సాధారణంగా కురిసే కొద్దిపాటి వర్షం కూడా ఇతర ప్రాంతాలకు మళ్లే ప్రమాదం ఉంది. అదే సమయంలో ఇతర ప్రాంతాల్లో వరదలు, తుపానులు వంటి విపత్తులు సంభవించవచ్చు.న్యూవా కాన్సెప్షన్‌లో మరోసారి పంట నష్టపోతే కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని జునిగా చెప్పారు. ఇప్పటికే ఆహారం కొనుగోలు చేసేందుకు ఉన్నవన్నీ అమ్ముకున్న కుటుంబాలకు కోలుకునే వనరులు కూడా మిగల్లేదని వివరించారు.హెర్నాండెజ్ మాత్రం తన పొలంలోని బీన్స్ మొలకలను నిశితంగా గమనిస్తున్నారు. ఒకప్పుడు బీటలు వారిన ఎండిన నేల నుంచి అవి బయటకు తొంగిచూస్తున్నాయి.“రాత్రి నిద్రపోయి, ఉదయం లేచినప్పుడు దేవుడు నీటిని పంపించాలని ప్రార్థిస్తాం” అని హెర్నాండెజ్ చెప్పారు.

## జ్యోతిష్యం: తులారాశిలో బుధుడు తిరోగమనం.. ఏరాశి వారికి ఎలా ఉంటుంది..

# 12 రాశుల వారు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇవే.!

జ్యోతిష్య శాస్త్రంలో గ్రహాల రాకుమారుడైన బుధుడు అక్టోబర్ 24 న తన దిశను మార్చుకుంటాడని పండితులు చెబుతున్నారు. తులారాశిలో సవ్య దిశగా ఉన్న బుధుడు అక్టోబర్ 24 మధ్యాహ్నం 12:42 గంటలకు తిరోగమనంలో సంచరించడం ప్రారంభిస్తాడని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. ఇదే దిశలో నవంబర్ 13 వరకు కొనసాగుతాడు. దీని ప్రభావంతో నాలుగు రాశుల (కన్య, తుల, మకర, వృశ్చిక ) వారికి ఊహించని లాభాలు కలుగుతాయి. 12 రాశులవారి జీవితాలపై ఖచ్చితంగా ప్రభావం ఉంటుంది. ఇప్పుడు ఏ రాశి వారికి ఎలా ఉంటుందో తెలుసుకుందాం. . .!



**మేషరాశి:** తులారాశిలో బుధుడు తిరోగమనం వలన ఈ రాశి వారు ప్రతి పనిలో కూడా జాగ్రత్తగా ఉండాలి. కొత్త ఒప్పందాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎవరితోనూ వాదనలు పెట్టుకోవద్దని పండితులు సూచిస్తున్నారు. అనుకోని ఖర్చులు పెరుగుతాయి. ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. వృత్తి ... వ్యాపారాల్లో కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. చేపట్టిన పనుల్లో పురోగతి లేకపోవడంతో చికాకు... అసహనం కలుగుతాయి. ఉద్యోగ విధుల్లో కొన్ని ఆటంకాలు ఏర్పడుతాయి. . వ్యాపారస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఓర్పు .. సహనం పాటించండి .. తరువాత కాలంలో మంచే జరుగుతుంది. ఆస్తి వ్యవహారాల్లో కీలకనిర్ణయాలు తీసుకోవద్దు. ఎట్టి పరిస్థితిలో కొత్త ప్రాజెక్ట్?లు చేపట్టవద్దని పండితులు సూచిస్తున్నారు.

**పరిహారం: ఆదిత్యహృదయం పారాయణం చేయండి అంతా మంచే జరుగుతుంది.**

**వృషభరాశి:** బుధుడు .. తులా రాశిలో తిరగోమనంలో సంచరించడం వలన ఈ రాశి వారికి మిశ్రమ ఫలితాలు కలుగుతాయి. కొన్ని తెలియని అంశాలు మిమ్మలను ఆందోళనకు గురిచేస్తాయి. నిదానంగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ఎలాంటి ఇబ్బంది ఉండదు. వాహనం డ్రైవింగ్? చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. కొన్ని కొత్త విషయాలను నేర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో తెలివిగా వ్యవహరించకపోతే నష్టం వాటిల్లే అవకాశం ఉంది. చేతివృత్తులవారికి ప్రోత్సహకాలు అందుతాయి. ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు. వ్యాపారస్తులకు గతంలో పెట్టిన పెట్టుబడులకు ఇప్పుడు లాభాలు కలుగుతాయి. నిరుద్యోగులకు జాబ్ లభిస్తుంది.

**పరిహారం: మంగళవారం హనుమంతుడికి వడమాల సమర్పించండి.**

**మిథునరాశి:** ఈ రాశికి బుధుడు అధిపతి. బుధుడు కమ్యూనికేషన్‌కు కారకుడు. తులారాశిలో తిరోగమన సమయంలో ఈ రాశి వారికి గడ్డుకాలమని పండితులు చెబుతున్నారు. ఇతరులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరమని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. మీ మాటల వల్ల ఎలాంటి అపార్థాలు రాకుండా చూసుకోండి.కీలక పత్రాలపై సంతకం చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోండి .ఉద్యోగం మారాలని ప్రయత్నిస్తారు. పనిభారం పెరుగుతుంది. ఆశించినంతగా ఆర్థికంగా పురోగతి ఉండదు. వ్యాపారస్తులు పోటీ మార్కెట్? లో కొన్ని సవాళ్లను ఎదుర్కోవలసి ఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

**పరిహారం:** మాసశివరాత్రి రోజు పరమేశ్వరునికి రుద్రాభిషేకం చేయండి

**కర్కాటక రాశి:** బుధుడు తిరోగమనంలో సంచరించడం వలన ఈ రాశి వారు ఆర్థికంగా బలపడే అవకాశాలున్నాయి. కొత్త ప్రాజెక్ట్?లు చేపడితే ఊహించని లాభాలు కలుగుతాయి. కోర్టు వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండండి. వ్యక్తిగత జీవితంలో కూడా సానుకూల మార్పులు జరుగుతాయి. చిన్న చిన్న విషయాల్లో వాగ్వాదాలు రావచ్చు.. కాబట్టి సంయమనం పాటించాలి. ఆర్థిక విషయాల్లో ఎలాంటి ఇబ్బంది ఉండదు. కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడుతాయి. నిరుద్యోగులు గుడ్ న్యూస్ వింటారు. అనవసరమైన ఖర్చులను నియంత్రించుకోండి . ఎలాంటి ఇబ్బంది ఉండదు. అంతా మంచే జరుగుతుంది.

**పరిహారం: సోమవారం ప్రదోష కాలంలో పరమేశ్వరునికి మహన్యస పూర్వక రుద్రాభిషేకం**

**సింహరాశి:** బుధుడు తిరోగమనంలో సంచరించడం వలన ఈ రాశి వారికి మిశ్రమ ఫలితాలుంటాయి. మీరు చేసే పనుల విషయంలో నిరాశ పడవద్దు.ఉద్యోగస్తులకు అనుకోకుండా ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. కొన్ని పనులు మిమ్మలను ఆందోళనకు గురిచేస్తాయి. వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండండి. ఎంత కష్టపడితే అంత ఫలితం ఉంటుంది. మొత్తం మీద ఈ రాశి వారికి బుధుడు తిరోగమనంలో ఉన్నసమయంలో పనిభారం పెరుగుతుంది. ఖర్చులను నియంత్రించుకోవాలి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జ్యోతిష్య పండితులు సూచిస్తున్నారు.

**పరిహారం: గురువారం పేదలకు అన్నదానం చేయండి..**

**కన్యారాశి:** బుధుడు తులారాశిలో తిరోగమనం వలన ఈ రాశి వారికి అన్ని విధాలా శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడుతాయి. ఉద్యోగస్తులకు ... వ్యాపారస్తులకు మంచి సమయం. కేరీర్? పరంగా మంచి నిర్ణయం తీసుకుంటారు. ఒడిదుడుకులు తొలగుతాయి. ఉద్యోగస్తులు ప్రమోషన్? పొందే అవకాశం ఉంటుంది. బిజినెస్? చేసే వారు పెట్టే కొత్త పెట్టుబడులకు ఊహించని లాభాలు కలుగుతాయి. ఆర్థికంగా బలపడతారు. నిరుద్యోగులకు విదేశాల్లో జాబ్? వచ్చే అవకాశం ఉంది. అయితే ప్రేమ వ్యవహారంలో తొందరపడి నిర్ణయం తీసుకోవద్దని పండితులు సూచిస్తున్నారు.

**పరిహారం: గురువారం దక్షిణామూర్తి స్తోత్రం పఠించాలి.. గోమాతకు తోటకూర ఆహారంగా ఇవ్వాలి.**

**తులారాశి :** ఇదే రాశిలో బుధుడు తిరోగమనంలో సంచారం వలన ఈ రాశికి చాలా మంచి జరుగుతుంది. గతంలో ఆగిపోయిన పనుల్లో పురోగతి ఉంటుంది. మీరు తీసుకొనే నిర్ణయం లైఫ్? టర్నింగ్? పాయింట్? అవుతుంది. కొత్త వస్తువులు కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఉద్యోగస్తులకు వేతనం పెరిగే అవకాశం ఉంది. ఆఫీసులో మీరే కీలకం కావడంతో ఎక్కువ సమయం పనిచేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. వ్యాపారస్తులకు అనుకోని లాభాలు కలుగుతాయి. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. నిరుద్యోగులకు ఆశించిన జాబ్ లభిస్తుంది. తొందరపడి ఎవరితోను ఎలాంటి వాదనలు పెట్టుకోవద్దని పండితులు సూచిస్తున్నారు. పెళ్లి సంబంధం కోసం ఎదురు చూసే వారు గుడ్ న్యూస్ వింటారు.

**పరిహారం : మంగళవారం ఆంజనేయస్వామికి ఆకు పూజ చేయాలి.**

**వృశ్చిక రాశి:** తులారాశిలో బుధుడు తిరోగమనంలో సంచరించడం వలన ఈ రాశి జాతకులకు మెరుగైన ఫలితాలుంటాయి. ఉద్యోగస్తులకు గతంలో ఉన్న ఇబ్బందులు తొలగుతాయి. వ్యాపారస్తులకు ఊహించని లాభాలుంటాయి. కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడుతాయి. ఉద్యోగస్తులకు ప్రమోషన్? తో పాటు ఇంక్రిమెంట్? పొందుతారు. నిరుద్యోగులకు ఆశించిన జాబ్? లభిస్తుంది. ఈ సమయంలో చేపట్టిన పనులను సునాయాసంగా పూర్తి చేస్తారని పండితులు చెబుతున్నారు.

పరిహారం: శనివారం శని భగవానుడికి తైలాభిషేకం

ధనుస్సు రాశి: బుధుడు తిరోగమన కదలిక వల్ల ఈ రాశి వారికి ప్రతికూల ఫలితాలు ఏర్పడుతాయి. ప్రతి విషయంలోను.. మీకు సంబంధం లేకుండా మాట పడాల్సి వస్తుంది. వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలి. ఆర్థిక విషయాల్లో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి. జీవిత భాగస్వామితో వాదనలు ఏర్పడే అవకాశం ఉంది.. ఈ సమయంలో ఆర్థిక లావాదేవీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ రాశికి చెందిన విద్యార్థుల్లో చదువు పట్ల ఏకాగ్రత తగ్గుదల కనిపిస్తుంది.

**పరిహారం: ఆంజనేయస్వామికి సింధూరం సమర్పించి... ఆకుపూజ చేయండి**

**మకరరాశి:** బుధుడు తులారాశిలో తిరోగమనం ఈ రాశి వారికి శుభదాయకంగా ఉంటుంది..ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. వ్యాపారస్తులకు అధికంగా లాభాలుంటాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పండితులు సూచిస్తున్నారు. గతంలో ఆగిపోయిన పనులు పూర్తవుతాయి. పూర్వీకుల ఆస్తి కలసిరావడంతో కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. . నిరుద్యోగులు గుడ్? న్యూస్? వింటారు.వ్యాపారస్తులకు అధికంగా లాభాలు వస్తాయి. ప్రేమ.. పెళ్లి వ్యవహారాలు కలిసి వస్తాయి. అయితే ఏదో తెలియని ఆందోళన కారణంగా మనశ్శాంతి లోపిస్తుంది.

**పరిహారం: బుధవారం.. వినాయకుడికి గరిక సమర్పించండి.**

కుంభరాశి : బుధుడు మీనరాశిలో తిరోగమనం చెందడం వలన ఈ రాశి వారికి శ్రమకు తగిన ప్రతి ఫలం లభిస్తుంది. ప్రతి విషయాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోండి.. ఆవేశాన్ని.. కోపాన్ని అదుపులో ఉంచుకోండి. ఎట్టి పరిస్థితిలో భావోద్వేగానికి లోను కావద్దు. అనుకోకుండా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగస్తుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఆఫీసులో మీరే కీలకం అవుతారు. ఉన్నతాధికారుల నుంచి ప్రశంశలు అందుకుంటారు. వ్యాపారస్తులు అధికంగా లాభాలు పొందుతారు. నిరుద్యోగులకు ఆశించిన జాబ్? లభిస్తుంది.

**పరిహారం: మంగళవారం 11 సార్లు హనుమాన్? చాలీసా చదవండి.**

మీనరాశి: బుధుడు తిరోగమన కదలిక వల్ల ఈ రాశి వారికి ప్రతికూల ఫలితాలు ఏర్పడుతాయి. ప్రతి విషయంలోను.. మీకు సంబంధం లేకుండా మాట పడాల్సి వస్తుంది. వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలి. ఆర్థిక విషయాల్లో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి. జీవిత భాగస్వామితో వాదనలు ఏర్పడే అవకాశం ఉంది.. ఈ సమయంలో ఆర్థిక లావాదేవీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ రాశికి చెందిన విద్యార్థుల్లో చదువు పట్ల ఏకాగ్రత తగ్గుదల కనిపిస్తుంది.

# దసరా ముగిసింది.. దీపావళి ఎప్పుడు.. ఎప్పుడు టపాసులు కాల్చాలి.. క్లారిటి ఇచ్చిన పండితులు



హిందూ క్యాలండర్? ప్రకారం.ఆశ్వయుజ మాసం కొనసాగుతుంది. దేవి నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఇక తరువాత వచ్చే ఫెస్టివల్? దీపావళి ఈ ఏడాది(2026) ఎప్పుడు జరుపుకుంటారు? లక్ష్మీ పూజకు శుభ ముహూర్తం ఏది? దీపావళి పండుగ ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, లక్ష్మీ గణేశుల పూజా విధానం, పండుగ వెనుక ఉన్న పురాణ గాథలు, సంప్రదాయాల గురించి తెలుసుకుందాం. . .!

హిందువులు జరుపుకొనే పండుగల్లో దీపావళి. ప్రతి ఏడాది ఆశ్వయుజమాసం అమావాస్య రోజున ఈ పండుగను జరుపుకుంటారు. చీకటిపై వెలుగుకు ప్రతీకగా ఈ పండుగను నవంబర్? 8 వ తేదీన జరుపుకుంటారు. ఈ పర్వదినం సందర్భంగా ఇళ్లను శుభ్రం చేసి, రంగురంగుల ముగ్గులు వేసి, దీపాలు వెలిగించి లక్ష్మీ గణేశులను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు.

హిందూ పంచాంగం ప్రకారం, 2026లో దీపావళి పండుగను నవంబర్ 8వ తేదీ, ఆదివారం జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు.దీపావళి పండుగను అమావాస్య తిథి, ప్రదోషకాలం ఆధారంగా నిర్ణయిస్తారు.

**దీపావళి పూజ ముహూర్తం, తిథి వివరాలు**

పండుగ తేదీ: నవంబర్ 8.. ఆదివారం

అమావాస్య తిథి ప్రారంభం: నవంబర్ 8 ఉదయం 11:27 గంటలకు

అమావాస్య తిథి ముగింపు: నవంబర్ 9 మధ్యాహ్నం 12:31 గంటలకు

లక్ష్మీ పూజ ముహూర్తం: నవంబర్ 8 సాయంత్రం 5:54 నుంచి రాత్రి 7:50 వరకు

ప్రదోషకాలం: నవంబర్ 8సాయంత్రం 5:31 నుంచి రాత్రి 8:09 వరకు

పంచాంగం ప్రకారం ఆశ్వయుజమాసం అమావాస్య తిథి ఘడియలు ప్రదోషకాలంలో నవంబర్? 8 వ తేదిన ఉన్నాయి. కాబట్టి ఆరోజునే దీపావళి పండుగ జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు.

దీపావళి ( నవంబర్ 8) రోజున లక్ష్మీదేవిని సంపద, ఐశ్వర్యం, శ్రేయస్సుకు ప్రతీకగా భావించి ఆరాధిస్తారు. కేదారీశ్వర వ్రతాలు కూడా నిర్వహిస్తారు. గణేశుడిని విఘ్నాలను తొలగించే దేవుడిగా, శుభకార్యాలకు ఆదిదేవుడిగా పూజిస్తారు.

జీవితంలో ఆర్థిక సౌభాగ్యంతో పాటు జ్ఞానం, వివేకం, ఆటంకాలు లేని పురోగతి ఉండాలని భక్తులు ఈ సందర్భంగా ప్రార్థిస్తారు. కొన్ని కుటుంబాల్లో కుబేరుడిని కూడా పూజించే సంప్రదాయం ఉంది. వ్యాపారులు కొత్త ఖాతా పుస్తకాలను ప్రారంభించి, తమ వ్యాపారాభివృద్ధి కోసం దైవానుగ్రహాన్ని కోరుకుంటారు. అదే రోజు టపాసులు కాల్చి దీపావళి సంబరాలు జరుపుకుంటారు.

## వెరైటీ చట్నీ: సూపర్ చట్నీ.. జామకాయ పచ్చడి..

## రోగనిరోధక శక్తి పెరుగుతుంది.. ఎలా తయారు చేయాలంటే..!




ఒక్కసారి తింటే చాలు.. మళ్లీ మళ్లీ కావాలంటారు. సాధారణంగా గోవా ఫ్రూట్? ను అదే నండి జామకాయను చిన్న చిన్న ముక్కలుగా కట్? చేసినా ఉప్పు.. కారం అద్దుకొని తింటారు. మరి అలాంటి జామకాయ చట్నీని ఎప్పుడైనా ట్రై చేశారా. ఇది వినడానికి కొత్తగా ఉన్నా నోటికి పుల్లపుల్లగా, కారంకారంగా తగిలే జామకాయ పచ్చడిని వేడి వేడి అన్నం... కరకరలాడే పరాటాల్లోకి ఈ పచ్చడి అద్భుతమైన కాంబినేషన్. ఆవనూనె ఘాటు, సుగంధ ద్రవ్యాల సువాసనలతో ఈ పచ్చడిని పది నిమిషాల్లో తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. . .!

జామకాయ పచ్చడి తయారీకి కావలసినవి

గట్టి,దోర జామకాయలు: కేజీ
ఆవ నూనె: 8 టేబుల్ స్పూన్లు
ఆవాలు: 2 టీస్పూన్లు
సోంపు గింజలు: 2 టీస్పూన్లు
మెంతులు: ఒక టీస్పూన్
నల్ల జీలకర్ర: ఒక టీస్పూన్
ఇంగువ: అర టీస్పూన్
పసుపు: 2 టీస్పూన్లు
ఎర్ర కారం: 2టీస్పూన్లు
ఆమ్చూర్ పొడి: 2 టీస్పూన్లు లేదా
నిమ్మరసం : 4 టీస్పూన్లు
బ్లాక్ సాల్ట్: రుచికి సరిపడా

జామకాయ పచ్చడి తయారీ విధానం

జామకాయలను ముందుగా నీటితో శుభ్రంగా కడగి.. తడి లేకుండా ఆరబెట్టాలి. ఆ తరువాత ఆ రాయలను చతురాస్రాకార రూపంలో చిన్న చిన్న ముక్కలుగా కట్? చేయాలి. తినేటప్పుడు గింజలు తగలకూడదనుకుంటే గింజలను తీసేయండి. వీటిని ఒక బౌల్?లోకి తీసుకోవాలి.

ఇప్పుడు స్టవ్ వెలిగించి దానిపై కళాయి పెట్టి అందులో సోంపు గింజలు.. మెంతులు.. ఆవాలు వేసి సన్నని మంటపై దోరగా వేగించాలి. వీటన్నింటిని ఒరబౌల్? లో చల్లారబెట్టాలి. అవి చల్లారిన తరువాత మిక్సీలో కొద్దిగా బరకగా ఉండేలా పొడి చేయాలి.

ఇప్పుడు మళ్లీ స్టవ్ వెలిగించి.. కళాయి పెట్టి అందులో ఆవనూనె పోసి పచ్చి వాసన పోయే వరకు .. పొగలు వచ్చే వరకు బాగా వేడి చేయాలి. తరువాత స్టవ్? ఆ నూనెను గోరు వెచ్చగా ఉండే వరకు ఆరపెట్టాలి. ఇప్పుడు ఇందులో నల్ల జీలకర్ర, ఇంగువ, పసుపు, కారం, ఉప్పు, నల్ల ఉప్పు, ముందుగా మిక్సీలో చేసుకున్న (ఆవాలు, మెంతులు, సోంపు) పొడి వేసి కలపండి.

ఇప్పుడు జామకాయ ముక్కలు, ఆమ్ చూర్ పొడి లేదా నిమ్మరసం ఆ మిశ్రమంలో కలపాలి. ప్రతి ముక్కకు బాగా ఈ పొడి పట్టేలాకలపండి.ఇక –అంతే నోరూరించే ఆరోగ్యాన్ని ఇచ్చే ఇన్‌స్టంట్ జామకాయ పచ్చడి రెడీ. జామకాయల్లో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా, రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

## ఒమన్ సముద్ర తీరంలో అరుదైన పింక్ డాల్ఫిన్స్ హల్చల్: నెట్టింట వైరల్ అవుతున్న దృశ్యాలు!



ఒమన్‌లోని మస్కట్ నగరానికి సమీపంలో ఉన్న ఖాంతబ్ బీచ్‌కు వెళ్లిన పర్యాటకులకు ఓ అరుదైన దృశ్యం ఎదురైంది. సముద్రపు నీటిలో గులాబీ రంగులో మెరుస్తున్న అరుదైన పింక్ డాల్ఫిన్‌లు ఒడ్డుకు అతి సమీపంలో ఈదుతూ అందరినీ ఆశ్చర్యపరిచాయి. నీలిరంగు గల్ఫ్ ఆఫ్ ఒమన్ సముద్రపు అలల మధ్య ఈ పింక్ డాల్ఫిన్‌లు పైకి లేస్తూ సాగిన తీరు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ అరుదైన సముద్ర జీవుల వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

ఖాంతబ్ బీచ్.. అందమైన తీర ప్రాంతానికి, రాతి ప్రకృతి దృశ్యాలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఊహించని విధంగా అక్కడ ప్రత్యక్షమైన ఈ గులాబీ రంగు డాల్ఫిన్‌లు ఆ ప్రాంతాన్ని ఫేమస్ చేస్తున్నాయి. అక్కడికి వచ్చిన సందర్శకులు ఈ దృశ్యాలను తమ ఫోన్లతో వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. సహజ సిద్ధమైన ఆవాసంలో ఈ రకమైన విశిష్టమైన జంతువులను ప్రత్యక్షంగా చూసే అవకాశం రావడంతో పర్యాటకులు సంతోషం వ్యక్తం చేశారు.అయితే మస్కట్ తీరంలో కనిపించిన ఈ డాల్ఫిన్‌ల కచ్చితమైన జాతి ఏమిటనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు. కేవలం వాటి అసాధారణ రంగును బట్టి మాత్రమే వాటిని గుర్తించడం సాధ్యం కాదని నిపుణులు పేర్కొంటున్నారు. సాధారణంగా డాల్ఫిన్‌లలో గులాబీ రంగు కనిపించడానికి వివిధ కారణాలు ఉండవచ్చు. అమెరికాలోని మంచినీటి నదులలో నివసించే ‘అమెజాన్ రివర్ డాల్ఫిన్’లు వయస్సు పెరిగే కొద్ది, రక్త ప్రసరణ, శారీరక శ్రమ లేదా గాయాల కారణంగా గులాబీ రంగులోకి మారుతుంటాయట.అయినప్పటికీ అన్ని గులాబీ రంగు డాల్ఫిన్‌లు అవే జాతికి చెందినవి కావాలని నిబంధన లేదు. కొన్నిసార్లు సూర్యరశ్మి, కెమెరా లైటింగ్ పరిస్థితుల కారణంగా కూడా వాటి రంగు అలా కనిపించవచ్చు. సముద్ర జీవుల వైవిధ్యానికి నిలయమైన గల్ఫ్ ఆఫ్ ఒమన్ తీరంలో డాల్ఫిన్‌లు కనిపించడం సాధారణమే అయినప్పటికీ.. ఇలా స్పష్టమైన గులాబీ రంగులో కనిపించడం మాత్రం అత్యంత అరుదు.

## సంపాదకీయం

## ఐడిబిఐ బ్యాంకు విక్రయం అన్యాయం

ఐడీబీఐ బ్యాంకులోని 60.72 శాతం వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్‌కు అమ్మేందుకు కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది. షేరుకు రూ.81 చొప్పున మొత్తం రూ.52,878 కోట్లకు ఈ వాటా అమ్మకం జరగనుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 30.48 శాతం, ఎల్ఐసీ 30.24 శాతం వాటాలను విక్రయిస్తుంది. అమ్మకం పూర్తయిన తర్వాత ప్రభుత్వం వద్ద 15 శాతం, ఎల్ఐసీ వద్ద 19 శాతం వాటాలు మాత్రమే మిగులుతాయి. ఒక రకంగా ఇది లక్షల కోట్ల ప్రజా డిపాజిట్లపై నియంత్రణను ఒక విదేశీ సంస్థకు అప్పగించడమే. ఐడీబీఐ 1964లో పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏర్పాటైన ప్రభుత్వ ఆర్థిక సంస్థ. దీర్ఘకాలిక రుణాల ద్వారా దేశ పరిశ్రమలకు ఆధారంగా నిలిచింది. సరళీకరణ విధానాల కాలంలో దీన్ని క్రమంగా వాణిజ్య బ్యాంకుగా మార్చారు. 2019లో ఎల్ఐసీ 51 శాతం వాటా తీసుకున్న తర్వాత ఐడీబీఐను ప్రైవేటు రంగ బ్యాంకుగా రిజర్వ్ బ్యాంక్ వర్గీకరించింది. ప్రభుత్వంతో పాటు, ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీ పెట్టుబడితో నడుస్తున్న ఐడీబీఐ ప్రైవేటు బ్యాంక్ ఎలా అవుతుంది? ప్రస్తుతం ఈ బ్యాంకులో కేంద్రం, ఎల్ఐసీ కలిపి 95 శాతం వాటా కలిగి ఉన్నా, నియంత్రణాధికారం మాత్రం ప్రభుత్వం చేతిలో లేదు. అమ్మకానికి దారి వేయడానికి చేసిన దశలవారీ మార్పులే నేటి ఈ పరిస్థితికి దారితీశాయనే అనుమానం సహజంగా కలుగుతుంది. ఒకప్పుడు ఐడీబీఐ మొండి బకాయిల భారంతో తీవ్ర సంక్షోభంలో పడింది. ఆ బ్యాంకును నిలబెట్టడానికి ప్రభుత్వం, ఎల్ఐసీ నుంచి భారీ మూలధనం వచ్చింది. ఎల్ఐసీ 2019లో రూ.21,624 కోట్లతో వాటా కొని, తర్వాత మరో రూ.4,743 కోట్లు పెట్టింది. ఇదంతా పాలసీదారుల సొమ్మే. కేంద్ర ప్రభుత్వం కూడా రూ.4,557 కోట్ల పన్ను చెల్లింపుదారుల ధనాన్ని పెట్టింది. ఇప్పుడు ఐడీబీఐ బ్యాంకు ఆర్థికంగా బలపడింది. లాభాలు పెరిగాయి. ఈ ఏడాది జూన్ త్రైమాసికంలో లాభం రూ.2,115 కోట్లు. ప్రజల డబ్బుతో బ్యాంకును బాగుచేసి, అది లాభాల దారిలోకి వచ్చాక అమ్మేయడం అన్యాయం కాదా? ప్రజలు చేసిన పెట్టుబడి ఫలితాన్ని ప్రైవేటు, విదేశీ సంస్థకు అప్పగించడం కాక మరేమిటి? ప్రభుత్వం రెండు స్వతంత్ర వాల్యుయేషన్ సంస్థల అంచనాల ఆధారంగా షేరుకు రూ.75.99ను ప్రాథమిక విలువగా నిర్ణయించింది. ఫెయిర్‌ఫాక్స్ రూ.81 బిడ్ పెట్టడంతో అది ఆ విలువ కన్నా ఎక్కువేనని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే, వాల్యుయేషన్ కాలంలో ఐడీబీఐ షేరు ధర రూ.61.01 నుంచి రూ.118.38 మధ్య హెచ్చుతగ్గులకు లోనైంది. అంటే షేరు ధర ఒక్కసారి రూ.118 దాటింది. అలాంటి పరిస్థితిలో రూ.81 ధర నిజంగా సరైనదేనా అనే సందేహం కలుగక మానదు.

ఈ బ్యాంకుకు దేశవ్యాప్తంగా విలువైన భూములు, భవనాలుఉన్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 50 ఎకరాల స్థలం ఉందని ఐడీబీఐ ఉద్యోగుల ఐక్యవేదిక చెబుతోంది. ఈ స్థిరాస్తుల నిజమైన మార్కెట్ విలువ పూర్తిగా లెక్కలోకి తీసుకున్నారో లేదో ప్రజలకు స్పష్టంగా తెలియాలి. 2003లో ఐడీబీఐ చట్టం తెచ్చినప్పుడు పార్లమెంటు స్థాయీ సంఘం ప్రభుత్వ వాటా 51 శాతం కంటే తగ్గకూడదని సూచించింది. అప్పటి ఆర్థికమంత్రి జస్వంత్ సింగ్ పార్లమెంట్‌లో ఆ మేరకు హామీ ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వ వాటా 15 శాతానికి పడిపోతోంది. అంటే ఆ హామీ నేరుగా ఉల్లంఘనకు గురవుతోంది. మరీ ముఖ్యంగా.. ప్రభుత్వం వద్ద మిగిలిన 15 శాతం వాటాను కూడా భవిష్యత్తులో ఓపెన్ మార్కెట్‌లో అమ్మేందుకు సీసీఈఏ అధికారాలు ఇచ్చింది. అంటే ఇది కేవలం నియంత్రణ మార్పు కాదు. ప్రభుత్వ ఉనికినే క్రమంగా తుడిచేయడానికి సిద్ధమయ్యారని అర్థం. ఫెయిర్‌ఫాక్స్‌కు ఇప్పటికే సీఎస్‌బీ బ్యాంకులో సుమారు 40 శాతం వాటా ఉంది. విలీనం జరిగితే రెండు వేర్వేరు సేవా నిబంధనలు కలిగిన ఉద్యోగులు ఒకే సంస్థలోకి వస్తారు. వేతనాలు, పింఛన్లు, పదోన్నతులు, సేవా షరతులు ఎలా ఉంటాయో ఇప్పటికీ స్పష్టంగా తెలియదు. సీఎస్‌బీ యాజమాన్యం బ్యాంకింగ్ పరిశ్రమ ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం గత పదేళ్లుగా జరిగిన రెండు వేతన సవరణలను అమలు చేయలేదు. న్యాయబద్ధమైన ఒప్పందాల అమలు కోసం ఉద్యోగులు నిరంతరం చేస్తున్న పోరాటాలను ఫెయిర్‌ఫాక్స్ యాజమాన్యం ఖాతరు చేయట్లేదు. అలాంటి అనుభవం ఐడీబీఐ ఉద్యోగులకు కూడా పునరావృతం కాదా? ఐడీబీఐలో వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వారిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన వారు, మహిళలు, దివ్యాంగులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ఈ బ్యాంకు ప్రభుత్వ రంగంలో ఉన్నంత వరకే రిజర్వేషన్ల రక్షణ ఉంటుంది. ప్రైవేటీకరణ తర్వాత కొత్త నియామకాల్లో ఆ అవకాశం శాశ్వతంగా పోతుంది. జరగబోయే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా? ఇది కేవలం ఉద్యోగుల విషయం మాత్రమే కాదు. రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుతున్న విధానమే ప్రశ్నార్థకం అవుతుంది. లాభం మాత్రమే లక్ష్యంగా ఉండే విదేశీ పెట్టుబడితో నడిచే ప్రైవేటు బ్యాంకు తక్కువ లాభాల శాఖలను, చిన్న రుణాలను నిర్లక్ష్యం చేసే ప్రమాదం ఉంది. ఐడీబీఐకి దేశవ్యాప్తంగా వేల శాఖలున్నాయి. లక్షలాది జన్‌ధన్ ఖాతాలు, బీమా, అటల్ పెన్షన్ ఖాతాలు ఈ బ్యాంకుపై ఆధారపడి ఉన్నాయి. రూ.3 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు ప్రధానంగా సామాన్య ప్రజలవే. వారు డబ్బు దాచింది ప్రభుత్వ అండ ఉందన్న నమ్మకంతోనే. డిపాజిటర్లు భయపడనవసరం లేదని ప్రభుత్వం చెబుతున్నది. కానీ అమ్మకం తర్వాత ఉద్యోగుల సేవా నిబంధనలు, రిజర్వేషన్లు, శాఖల నిర్వహణ, రుణ విధానాలపై చట్టబద్ధమైన హామీలు బహిరంగంగా ప్రకటించలేదు. మాటలతో సరిపెట్టకుండా రాతపూర్వక హామీలు ఇవ్వాలి. 'మేము, ఎల్ఐసీ వాటాదారులుగా కొనసాగుతాం' అని ప్రభుత్వం చెబుతోంది. కానీ 15, 19 శాతాల మైనారిటీ వాటాలతో బ్యాంకు విధానాలపై నియంత్రణ ఉండదు. అంతేకాదు, ఈ ఒప్పందం ఇంకా రిజర్వ్ బ్యాంక్ అనుమతులపై ఆధారపడి ఉంది. ఫెయిర్‌ఫాక్స్ 'ఫిట్ అండ్ ప్రాపర్' ప్రమాణాలకు, నియంత్రణ షరతులకు అనుగుణంగా ఉంటుందో లేదో తేలాల్సి ఉంది.



## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త!

హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రయాణం చేసేవారికి శుభవార్త. హైదరాబాద్ మెట్రోలో ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో రైళ్లు క్రిక్కిరిసిపోతున్నాయి. ఐటీ కారిడార్, ఎల్బీ నగర్ నుంచి మియాపూర్ వరకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన అధికారులు కొత్త కోచ్‌లను తీసుకురావాలని నిర్ణయించారు.ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోలో 57 రైళ్లు నడుస్తున్నాయి. ప్రతి రైలులో మూడు కోచ్‌లు ఉన్నాయి. రోజుకు సుమారు 4.5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. కొన్ని రోజులు ఐదు లక్షలు దాటిన సందర్భాలూ ఉన్నాయి. ఈ రద్దీని తగ్గించేందుకు 60 అదనపు స్టాండర్డ్ గేజ్ కోచ్‌లను సమకూర్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ 60 కోచ్‌లతో 10 కొత్త రైళ్లను నడపవచ్చు. ప్రతి రైలు ఆరు కోచ్‌లతో ఉంటుంది. దీనివల్ల ప్రయాణికులకు ఎక్కువ సీట్లు అందుబాటులోకి వస్తాయి. నిలబడి ప్రయాణించాల్సిన ఇబ్బంది కొంతమేర తగ్గుతుంది. ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ డీఎంఆర్సీ అంతర్జాతీయ బిడ్లను ఆహ్వానిస్తూ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. డిజైన్, తయారీ, సరఫరా, టెస్టింగ్, కమిషనింగ్‌తో పాటు 15 ఏళ్ల నిర్వహణ కూడా ఈ ఒప్పందంలో ఉంది. అంచనా వ్యయం రూ.923.62 కోట్లు. ఆసక్తి ఉన్న కంపెనీలు 2027 జనవరి 13 వరకు బిడ్లు దాఖలు చేయవచ్చు. సాంకేతిక బిడ్లు జనవరి 14న తెరవనున్నారు. అనంతరం కాంట్రాక్టర్‌ను ఎంపిక చేస్తారు. ఒప్పందం ప్రకారం డిజైన్ నుంచి కమిషనింగ్ వరకు 125 వారాలు పట్టే అవకాశం ఉంది.ఈ కొత్త కోచ్‌లు ప్రస్తుత ఫేజ్-1 నెట్‌వర్క్‌కు అదనపు సామర్థ్యం కల్పిస్తాయి. అదే సమయంలో మెట్రో విస్తరణ వైపు కూడా హైదరాబాద్ మెట్రో అడుగులు వేస్తోంది. ఫేజ్-2లో ఏడు కారిడార్లలో సుమారు 122.9 కిలోమీటర్ల పొడవున కొత్త లైన్లు ప్రతిపాదించారు. అంచనా వ్యయం రూ.38,595 కోట్లు. నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం, రాయదుర్గ్ నుంచి కోకాపేట్, ఎంజీబీఎస్ నుంచి చంద్రాయనగుట్ట ఓల్డ్ సిటీ, మియాపూర్ నుంచి పటాన్‌చెరు, ఎల్‌బీ నగర్ నుంచి హయత్‌నగర్ వంటి మార్గాలు ఉన్నాయి. వీటితో పాటు విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ, జేబీఎస్ నుంచి మెద్చల్, షామీర్‌పేట వంటి అదనపు కారిడార్లు కూడా ప్రతిపాదనలో ఉన్నాయి. ఈ విస్తరణ జరిగితే హైదరాబాద్ మెట్రో నెట్‌వర్క్ బాగా పెరుగుతుంది. మరోవైపు.. కొత్త కోచ్‌లు వచ్చాక ప్రయాణికులకు మరింత సౌకర్యం అందుతుంది. పీక్ అవర్స్‌లో రద్దీ తగ్గుతుంది. రైళ్ల ఫ్రీక్వెన్సీ పెంచే అవకాశం కూడా ఉంటుంది. మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ప్రస్తుత రద్దీ దృష్ట్యా అవసరం.

# సీజేపీ వెనుక బీజేపీ?

## - అన్నామలై తీవ్ర విమర్శలు







ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నేతలపై పోలీసులు ఉక్కుపాదం మోపడాన్ని తప్పుబడుతూ బీజేపీ మాజీ నేత అన్నామలై తాజాగా కేంద్రాన్ని టార్గెట్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రధాని మోడీ 2011లో చేసిన వ్యాఖ్యల్ని ఆయనకు గుర్తు చేశారు. అప్పట్లో గుజరాత్ సీఎంగా ఉంటూ తన చేతులు కట్టేయకుండా ఉంటే ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం చేసేవాడినన్న మోడీ వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని అన్నామలై తెలిపారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో అవినీతికి వ్యతిరేకంగా శాంతియుతంగా సాగుతున్న ఉద్యమంపై పోలీసులు అణచివేత చర్యలకు దిగడంపై స్పందిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. కానీ ఇవాళ మిమ్మల్ని నిరవధికంగా జైలులో ఉంచవచ్చు, మీరు సమర్పించిన పూచీకత్తులను తిరస్కరించవచ్చు.. అంతేకాకుండా, నిరోధక పూచీకత్తులకు సంబంధించిన కేసులను విచారించే అధికారం కలిగిన స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, ఆశ్చర్యకరంగా, మిమ్మల్ని తన చుట్టూ తిప్పించుకోవచ్చు. ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన ప్రక్రియ ఉల్లంఘనను మీరు ప్రశ్నిస్తే, మీపై రకరకాల ముద్రలు వేస్తారు. మీరు విదేశీ ఏజెంట్ అని ఆరోపిస్తూ, అనేక విమర్శలు, దాడులకు దిగుతారంటూ బీజేపీ నేతలకు, ప్రధాని మోడీకి చురకలు అంటించారు. నీట్ నిరసనల సమయంలో ఆందోళనకారులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాను కోరినప్పటి నుంచి నిరంతరం విమర్శలు ఎదుర్కుంటున్నట్లు తెలిపారు. అయితే.. తమిళనాడులో క్షేత్రస్థాయిలోని సమస్యలపై దృష్టి పెట్టడం ముఖ్యమని భావించి, ఆ విమర్శలను పట్టించుకోలేదన్నారు. ఒక రకంగా చెప్పాలంటే, ఈ విమర్శలను తాను ఆస్వాదించానన్నారు. తాను నేను బీజేపీ బీ టీమ్‌నని, ధురంధర్‌గా తమిళనాడుకు పంపించబడ్డాననే ముద్రను అవి త్వరగా తొలగిస్తాయని భావించానన్నారు. నిన్న మీడియా సమావేశంలో సీజేపీ ఆందోళనకారులను ఢిల్లీ పోలీసులు నిర్బంధించిన తీరును తాను ప్రశ్నించినట్లు తెలిపారు.

ఊహించినట్లుగానే, నిన్నటి నుంచి మళ్లీ తనపై విమర్శలు మొదలయ్యాయన్నారు. బీజేపీలోని కొందరికి ఒక విషయం స్పష్టంగా చెప్పదలుచుకున్నానన్నారు. మీకు నచ్చిన విషయాలనే గుర్తుంచుకునే అలవాటు ఉన్నా, తాను 2026 జూన్ 5న బీజేపీని వీడానన్న విషయం మాత్రం స్పష్టంగా గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. తాను నిన్న చెప్పినట్లుగానే, సీజేపీ అనుసరించే వ్యూహాలతో ఏకీభవించకపోవచ్చని, వారి విధానాల్లో చాలా వరకు తప్పుదారి పట్టించే అంశాలు ఉన్నాయని కూడా తాను భావిస్తున్నట్లు అన్నామలై తెలిపారు. అయితే, తమకు ముఖ్యమైనదిగా అనిపించే అంశంపై వ్యతిరేకత వ్యక్తం చేయడానికి, వాదించడానికి లేదా నిరసన తెలపడానికి వారికి హక్కు ఉందా అని మీరు నన్ను అడిగితే? నా సమాధానం స్పష్టంగా అవును అన్నారు. అందుకే, కొంతమందికి అసౌకర్యం కలిగించినా సరే, ప్రజలు మళ్లీ ఈ ప్రశ్నలను అడగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇతర అంశాలను ప్రస్తావిస్తూ అసలు ప్రశ్నల నుంచి తప్పించుకునే బదులు, ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తే బాగుంటుందన్నారు. వీటిలో నిరసన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ సీజేపీ లేఖ సమర్పించిన తర్వాత, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన శాశ్వత ఆదేశాల ప్రకారం నిరసన స్థలంగా ఉన్న జంతర్ మంతర్‌ను నిరసనలకు అనుమతి లేని ప్రాంతంగా ఎలా మార్చారని ఆయన ప్రశ్నించారు.

అలాగే ఒక వ్యక్తిని నిరోధక నిర్బంధంలో ఉంచాలా వద్దా అనే విషయాన్ని నిర్ణయించే అధికారాన్ని ఏసీపీకి స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌గా ఇచ్చే వ్యవస్థను ఇంకా ఎంత కాలం కొనసాగిస్తామని నిలదీశారు. నిందితులుగా ఉన్న సీజేపీ సభ్యులపై ఢిల్లీ పోలీసులే ఫిర్యాదుదారులుగా ఉన్న కేసులో, అదే ఢిల్లీ పోలీసులకు చెందిన ఏసీపీ విచారణపై అధికారం చెలాయిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో నిర్ణయం ఏ వైపు మొగ్గు చూపుతుందో మీరే అర్థం చేసుకోవచ్చున్నారు. అలాగే అక్టోబర్ 13న జంతర్ మంతర్ నుంచి అరెస్టయిన వారి బెయిల్ విచారణకు అక్టోబర్ 19న స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, అంటే ఢిల్లీ పోలీసుల ఏసీబీ, ఉద్దేశపూర్వకంగా ఆలస్యంగా ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని చెబుతూ విచారణ నుంచి ఎందుకు తప్పుకున్నారన్నారు. ఇదేమైనా హాస్యాస్పదమైన విషయమా అని అడిగారు. ఎనిమిది పూచీకత్తులను ఎందుకు తిరస్కరించారని అడిగారు. పూచీకత్తు సమర్పించేందుకు వచ్చిన వ్యక్తిని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎందుకు క్రాస్ ఎగ్జామినేషన్‌కు గురి చేశారన్నారు. నీట్ ఆందోళనల్లో నిరసనకారులపై ఢిల్లీ పోలీసులు పెల్లెట్ గన్‌లను ఉపయోగించడం లేదా నిరసనకారులపై ప్రామాణిక కార్యాచరణ విధానాలను ఉల్లంఘించడం వంటి ఘటనలపై ఏమైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్, ఆప్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో ఏ బీజేపీ కార్యకర్త కూడా పూచీకత్తు నిబంధనలను ఉల్లంఘించలేదా? బారికేడ్లను దాటి వెళ్లినప్పుడు, ఆదేశాలను ధిక్కరించినప్పుడు కూడా ఇదే ఢిల్లీ పోలీసులు విధుల్లో ఉన్నారని నేను భావిస్తున్నట్లు తెలిపారు. మరి అప్పట్లో వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇప్పటిలాగేనా?

కచ్చితంగా కాదన్నారు. దసరా వేడుకల్లో భాగంగా బొద్దింక దిష్టిబొమ్మను దహనం చేసిన దృశ్యాన్ని చూశానని, జాతీయ స్థాయిలో ఈ ఉచిత ప్రచారాన్ని ఎవరు కల్పిస్తున్నారో తెలుసుకోవడానికి ప్రయత్నించానన్నారు. ఇందులో ఆశ్చర్యమేమీ లేదని, బీజేపీ ఎమ్మెల్యే అశోక్ గోయల్ నేతృత్వంలోనే ఈ కార్యక్రమం జరిగిందన్నారు. బీజేపీ సీజేపీని వ్యతిరేకిస్తోందా? లేక దానికి ఉచిత ప్రచారం కల్పిస్తోందా? సీజేపీని మరింత పెద్ద రాజకీయ శక్తిగా చూపించి, ప్రతిపక్ష ఓట్లు చీలిపోయేలా చేయాలని చూస్తోందా? ఇలాగే కొనసాగితే, సీజేపీకి ఇంతకంటే మెరుగైన ప్రచార బృందం ఉండేది కాదన్నారు. దాని కోసం డబ్బులు చెల్లించినా ఇంత మంచి ప్రచారం లభించేది కాదేమో అన్నారు. ఇదే తరహాలో ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరసనను కూడా తాను ప్రశ్నించానన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నిజంగా ఏం చేసిందని అడిగానని, ప్రజాస్వామ్య సంస్థల్లోని కొంతమంది వ్యక్తులు తప్పులు చేసి ఉండవచ్చని, అందుకు మొత్తం సంస్థలన్నింటినీ నిందిస్తూ వాటిపై నల్ల సిరా చల్లినట్లుగా ముద్ర వేయవద్దని ప్రతిపక్షాలకు, సీజేపీకి సూచించానన్నారు. చివరిగా ఈ దేశద్రోహులనే ముద్ర వేయడం ఇక చాలించాలన్నారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉంటుందని, దేశంలోని అన్ని దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష పార్టీలకు నివేదించవన్నారు. విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాల్లో, విదేశీ శత్రువులతో చేతులు కలిపి పనిచేసే భారతీయ పౌరులను గుర్తించేందుకు తగినంత మంది సిబ్బంది ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రతి నిరసనను, ప్రతి ప్రకటనను దేశవ్యతిరేక చర్యగా చిత్రీకరించడం, విదేశీ శక్తుల నిధులతోనే ఇవన్నీ జరుగుతున్నాయని ఆరోపించడం చూడటానికి నిజంగా విసుగ్గా, బోరింగ్‌గా ఉందన్నారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ, తన ప్రాధాన్యతను నిలబెట్టుకోవడానికి ఎప్పుడూ ఏదో ఒక శత్రువును సృష్టించుకుంటూనే ఉందని నాకు అనిపిస్తోంది. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఇది నిజంగా విచారకరమని అన్నామలై పేర్కొన్నారు.

# ఏపీ స్థానిక ఎన్నికల బరిలో ఎంఐఎం




ఏపీలో స్థానిక ఎన్నికల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల వేళ చోటు చేసుకున్న ఘర్షణలు.. వైసీపీ పిటీషన్ లు.. సుప్రీం ఆదేశాలతో ఎన్నికలకు బ్రేక్ పడింది. ఎన్నికల తేదీలను రీ షెడ్యూల్ పైన కసరత్తు కొనసాగుతోంది. కాగా.. మున్సిపల్ బరిలో ఎంఐఎం పోటీకి దిగటం ఇప్పుడు రాజకీయంగా సంచలనంగా మారుతోంది. ఏపీలో ఎంఐఎం తమ పార్టీ విస్తరణకు సిద్దమైంది. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న ఎంఐఎం తాజాగా బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ ఎన్నికల్లోనూ పోటీ చేసింది. ఇప్పుడు ఏపీలో స్థానిక ఎన్నికల వేళ ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న ట్లు ప్రకటించింది. మొత్తం 21 చోట్ల ఎంఐఎం పోటీకి దిగింది. కడప మేయర్ అభ్యర్థిని బరిలో నిలిపింది. హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎంఐఎం నామినేషన్ దాఖలు చేసింది. అదే విధంగా కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల వారీగా ఎంఐఎం తన అభ్యర్థులను రంగంలోకి దించింది. ఇక్కడ కూటమి- వైసీపీ మధ్య గట్టి పోటీ నెలకొంది. కదిరి మున్సిపాలిటీలో ముస్లిం ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఎంఐఎం ఇక్కడ బరిలోకి దిగింది. కడప, కదిరితో పాటుగా నందమూరి బాలయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవికి కూడా ఎంఐఎం పోటీ పడుతోంది. ఇలా ముస్లిం మైనార్టీలు అధికంగా ఉన్న చోట పోటీ చేసి తన రాజకీయ బలాన్ని విస్తరించాలని ఎంఐఎం చూస్తోంది. ఎంఐఎం పోటీ చేసిన సీట్లు అన్నీ కూడా ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు కావటంతో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నయి. ఎంఐఎం బరిలో ఉంటే ఓట్ల చీలిక ఖాయమని అంటున్నారు.వైసీపీ అధినేత సొంత జిల్లా కడప మేయర్ పీఠం పై ఎంఐఎం గురి పెట్టింది. ఇక్కడ పెద్ద సంఖ్యలో ముస్లిం మైనారిటీల ఓట్లు ఉన్నాయి. దీంతో.. ఇప్పుడు ఎంఐఎం పోటీతో ఎవరి ఓట్లకు గండి పడుతుంది... ఎవరికి కలిసి వస్తుందనే రాజకీయ చర్చ ఆసక్తి కరంగా మారుతోంది.

## నమన్ ధీర్ విధ్వంసం.. న్యూజిలాండ్‌పై
# భారత్ సంచలన విజయం

**ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి భారత్**
**ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభం**
**226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన భారత్**
**15 బంతుల్లోనే 42 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసిన నమన్ ధీర్**
**కీలక ఇన్నింగ్స్ ఆడిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఒక దశలో వరుస వికెట్లతో ఒత్తిడిలో పడిన భారత జట్టును చివర్లో నమన్ ధీర్ తన మెరుపు బ్యాటింగ్‌తో గెలుపు తీరాలకు చేర్చాడు. కేవలం 15 బంతుల్లోనే 42 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 1--0 ఆధిక్యంలోకి వెళ్లింది. భారత్ ఛేదనలో ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 5.5 ఓవర్లలోనే 93 పరుగులు జోడించారు. అభిషేక్ 12 బంతుల్లో 29 పరుగులు చేసి మైకేల్ బ్రేస్‌వెల్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత సంజు శాంసన్ 33 బంతుల్లో 67 పరుగులు చేసి మిచెల్ శాంట్నర్ బౌలింగ్‌లో వికెట్ కోల్పోయాడు. తిలక్ వర్మ 11 బంతుల్లో 6 పరుగులు చేసి బ్రేస్‌వెల్‌కు చిక్కగా, ఇషాన్ కిషన్ 3 బంతుల్లో ఒక్క పరుగు చేసి శాంట్నర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. దీంతో భారత్ 122 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అక్షర్ పటేల్ 14 బంతుల్లో 24 పరుగులు చేసి లాకీ ఫెర్గూసన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ సమయంలో శ్రేయస్ అయ్యర్ కీలకంగా నిలిచి పరుగులు సాధించగా, చివర్లో నమన్ ధీర్ 15 బంతుల్లో 42 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. దాంతో, భారత్ 19.4 ఓవర్లలో 230/6తో లక్ష్యాన్ని ఛేదించింది. అంతకుముందు టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. న్యూజిలాండ్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది.

ఆ జట్టు ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ 17 బంతుల్లో 24, ఫిన్ అలెన్ 24 బంతుల్లో 45 పరుగులతో వేగంగా ఆడారు. సీఫర్ట్‌ను మయాంక్ యాదవ్ ఔట్ చేయగా, అలెన్‌ను అక్షర్ పటేల్ పెవిలియన్‌కు పంపాడు. డారిల్ మిచెల్ 19 బంతుల్లో 28 పరుగులు చేసి అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత గ్లెన్ ఫిలిప్స్ భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 40 బంతుల్లో 82 పరుగులతో అజేయంగా నిలిచాడు. బెవన్ జాకబ్స్ 16 బంతుల్లో 31 పరుగులు చేశాడు. మైకేల్ బ్రేస్‌వెల్ 6 బంతుల్లో 7 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ 40 పరుగులిచ్చి ఒక వికెట్, అర్ష్‌దీప్ సింగ్ 45 పరుగులిచ్చి ఒక వికెట్, అక్షర్ పటేల్ 51 పరుగులిచ్చి ఒక వికెట్ సాధించారు. భారీ అంచనాల మధ్య జట్టులో చేరిన భువనేశ్వర్ కుమార్ నాలుగు ఓవర్లలో 49 పరుగులిచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. నితీశ్ కుమార్ రెడ్డి కూడా నాలుగు ఓవర్లలో 40 పరుగులు సమర్పించుకున్నాడు. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు శాంసన్ అందించిన మెరుపు ఆరంభం, శ్రేయస్ అయ్యర్ పోరాటం, నమన్ ధీర్ చివరి దశలో చూపిన దూకుడు భారత్ విజయానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గెలుపుతో టీమిండియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో శుభారంభం చేసింది.

# ఆసియా పారా గేమ్స్‌లో భారత్‌కు మరో స్వర్ణం.. అంజనాబెన్‌కు గోల్డ్, జయంతికి సిల్వర్!

జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా జరుగుతున్న ఆసియా పారా గేమ్స్ 2026 లో భారత అథ్లెట్ల పతకాల జోరు కొనసాగుతోంది. ఈరోజు (అక్టోబర్ 22, గురువారం) జరిగిన మహిళల ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లలో భారత రన్నర్లు తమ అద్భుతమైన వేగంతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి మరోసారి పోడియంపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా నిలిపారు. మహిళల 400 మీటర్ల ౨47 ఈవెంట్‌లో భారత అథ్లెట్ అంజనాబెన్ బంబడియా స్వర్ణ పతకం సాధించగా, జయంతి బెహెరా రజత పతకాన్ని కైవసం చేసుకుని డబుల్ పోడియం విజయాన్ని అందించారు. అలాగే మహిళల 400 మీటర్ల ౨12 విభాగంలో తేజల్‌బెన్ డామోర్ రజత పతకంతో మెరిసింది.







**అంజనాబెన్ పసిడి.. జయంతికి సిల్వర్:**

మహిళల 400 మీటర్ల T47 విభాగం రేసులో భారత రన్నర్లు మొదటి రెండు స్థానాలను ఆక్రమించి ఆధిపత్యాన్ని చాటారు.

అంజనాబెన్ గోల్డ్ మెడల్: రేసును అత్యంత విజయవంతంగా పూర్తి చేసిన అంజనాబెన్ 59.97 సెకన్ల వ్యవధిలోనే లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. నలుగురు అథ్లెట్లు పాల్గొన్న ఈ పోటీలో నిమిషంలోపు రేసును ముగించిన ఏకైక రన్నర్‌గా ఆమె నిలవడం విశేషం.

జయంతికి రజతం: భారత్‌కే చెందిన జయంతి బెహెరా 1:00.65 సెకన్ల టైమింగ్‌తో రెండో స్థానంలో నిలిచి రజత పతకం దక్కించుకుంది. థాయిలాండ్‌కు చెందిన శశిరవన్ ఇన్థాచోట్ (1:02.58 సెకన్లు) కాంస్య పతకం గెలుచుకుంది.

**తేజల్‌బెన్ డామోర్‌కు రెండో పతకం:**

దృష్టి లోపం ఉన్న అథ్లెట్లు పోటీపడే మహిళల 400 మీటర్ల ౨12 కేటగిరీలో భారత అథ్లెట్ తేజల్‌బెన్ డామోర్ అద్భుత ప్రదర్శన కనబర్చింది.

ఈ రేసును 57.60 సెకన్లలో పూర్తి చేసిన తేజల్‌బెన్ రజత పతకాన్ని సొంతం చేసుకుంది.

ప్రస్తుత ఆసియా పారా గేమ్స్‌లో తేజల్‌బెన్‌కు ఇది రెండో పతకం కావడం విశేషం. దీనికి ముందు ఆమె 200 మీటర్ల ౨12 ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించింది.

# శీతల్ దేవికి మరో స్వర్ణం.. వరుసగా రెండో గోల్డ్.. సింగపూర్ ఆర్చర్‌పై ఘన విజయం!

జపాన్‌లో జరుగుతున్న ఆసియా పారా గేమ్స్ 2026 2026) లో భారత స్టార్ ఆర్చర్, కాళ్లలో విల్లంబులు ఎక్కుపెట్టే అద్భుత ప్రతిభాశాలి శీతల్ దేవి తన అసాధారణ ఫామ్‌ను కొనసాగిస్తోంది. ఓకాజాకి చుఓ సోగో పార్క్ కాంప్లెక్స్‌లో ఈరోజు (2026, అక్టోబర్ 22, గురువారం) జరిగిన మహిళల కాంపౌండ్ ఇండివిజువల్ ( ఈవెంట్ ఫైనల్లో శీతల్ దేవి అద్భుత కమ్‌బ్యాక్‌తో స్వర్ణ పతకాన్ని సాధించింది. టోమన్ కుమార్‌తో కలిసి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో పసిడి పతకం గెలిచిన కొన్ని గంటల వ్యవధిలోనే బరిలోకి దిగిన 19 ఏళ్ల శీతల్ దేవి, సింగపూర్ అథ్లెట్ అలీమ్ నూర్ షాహిదాను 142-139 తేడాతో ఓడించి రికార్డు స్థాయిలో రెండో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ హోరాహోరీ ఫైనల్ మ్యాచ్ ప్రారంభంలో శీతల్ దేవి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంది. తొలి రెండు రౌండ్ల ముగిసేసరికి సింగపూర్ ఆర్చర్ అలీమ్ ఏకంగా 4 పాయింట్ల ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కానీ శీతల్ ఏమాత్రం పట్టుదలను కోల్పోలేదు.. తదుపరి రెండు రౌండ్లలో వరుసగా ఆరు 10లు (మూడు ꠰ం తో సహా) ఎక్కుపెట్టి బుల్‌సైను తాకింది. దీంతో రెండు రౌండ్ల వ్యవధిలోనే 2 పాయింట్ల ఆధిక్యంలోకి వెళ్ళింది.





**ఒత్తిడిని జయించి స్వర్ణ జయభేరి:**

చివరి మూడు బాణాలలో శీతల్ మూడు 9 పాయింట్లతో మొత్తం 27 పాయింట్లు సాధించింది. ఒత్తిడిలో బరిలోకి దిగిన సింగపూర్ క్రీడాకారిణి అలీమ్ 9, 8, 9 పాయింట్లతో కేవలం 26 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. దీంతో 142-139 తేడాతో శీతల్ దేవి వరుసగా రెండో ఆసియా పారా గేమ్స్‌లోనూ పసిడిని కైవసం చేసుకుంది.

**ప్రస్తుత గేమ్స్‌లో శీతల్ ఖాతాలో 3 పతకాలు:**

కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్: స్వర్ణ పతకం (గోల్డ్)
కాంపౌండ్ ఇండివిజువల్: స్వర్ణ పతకం (గోల్డ్)
మహిళల డబుల్స్: రజత పతకం (ఒడిశాకు చెందిన నాలుగు అవయవాలు లేని పాయల్ నాగ్‌తో కలిసి)



ఎర్రని బ్రోకేడ్ పండుగ దుస్తుల్లో మెరిసిపోతున్న శ్రీముఖి

# కంటెంట్ పై నమ్మకం.. మరి రిస్కా? సవాలా?

సినిమాపై నమ్మకం ఉండటం వేరు.. ఆ నమ్మకాన్ని బాక్సాఫీస్ దగ్గర ప్రూవ్ చేసుకోవడం వేరు. ముఖ్యంగా భారీ బడ్జెట్ తో తెరకెక్కిన సినిమాలకు విడుదల తేదీ కూడా రిజల్ట్ పై ఎఫెక్ట్ చూపిస్తుంది. ఇప్పుడు మెగా మేనల్లుడు సాయిదుర్గా తేజ్ నటిస్తున్న సంబరాల ఏటిగట్టు (శా+) విషయంలో అదే పరిస్థితి కనిపిస్తోంది. కంటెంట్ పై మూవీ టీమ్ కు నమ్మకమున్నా.. ఇప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది హాట్ టాపిక్ గా మారింది.



సాయిదుర్గా తేజ్ కెరీర్ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం సంబరాల ఏటిగట్టు. దర్శకుడు రోహిత్ కేపీ ఆ సినిమాతో పరిచయం అవుతున్నారు. పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్ గా రూపొందుతున్న ఆ చిత్రం కోసం తేజ్ రెండేళ్లకు పైగా సమయాన్ని కేటాయించారు. కొత్త లుక్ లో కనిపించేందుకు స్పెషల్ గా రెడీ అయ్యారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఆ సినిమా షూటింగ్ కూడా పూర్తయింది. ముందుగా ప్రకటించిన ప్రకారం 2027 జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రావాలి. సంక్రాంతి సీజన్ లో సినిమాను రిలీజ్ చేయడం ఎంతవరకు కలిసొస్తుందనేది ఇప్పుడు కీలకం. పండగ సెలవులు ఉండటంతో ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తారు. దీంతో సినిమాకు మంచి వసూళ్లు సాధించే అవకాశం ఉంటుంది. అయితే పోటీ ఎక్కువైతే థియేటర్లు, షోల సంఖ్య తగ్గే ప్రమాదం ఉంది. సినిమా బాగున్నా సరైన స్థాయిలో థియేటర్లు దక్కకపోతే వసూళ్లపై ప్రభావం పడొచ్చు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన SYGకు ఇది ఇంపార్టెంట్ విషయం. అందుకే సంక్రాంతి నుంచి తప్పుకోవడం కూడా అంత ఈజీ కాదు. మరో తేదీకి వాయిదా వేసుకుంటే పోటీ తగ్గి ఎక్కువ థియేటర్లు దక్కే అవకాశం ఉంటుంది. కానీ సోలోగా విడుదల చేసినంత మాత్రాన వసూళ్లు వచ్చేస్తాయనే హామీ లేదు. పండగ సీజన్ లో ఉండే ప్రేక్షకుల రద్దీ, హాలీడేస్ బెనిఫిట్ మరో సమయంలో ఉండకపోవచ్చు. ముఖ్యంగా సినిమాకు వచ్చే టాక్ బట్టి పోటీ లేకపోయినా వసూళ్లు ఆశించిన స్థాయికి చేరకపోవచ్చు. చివరకు ప్రేక్షకులకు నచ్చితేనే సినిమా నిలబడుతుంది. ఇదే శా+ టీమ్ కు అదే అసలు టెస్ట్ . సినిమా కంటెంట్ పై నమ్మకంతో ప్రకటించిన తేదీకే వస్తే పోటీని తట్టుకోవాలి. మరోవైపు వాయిదా వేసుకుంటే కంటెంట్ పైనే ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుంది. అంటే రెండు వేల్లోని రిస్క్ ఉంది. అయితే స్టోరీ, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే పోటీని అధిగమించడం కూడా అసాధ్యం కాదు. అందుకే విడుదల తేదీ కంటే సినిమా కంటెంట్ పైనే ఎక్కువ దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తవడంతో మూవీ టీమ్ ముందు విడుదలకు సంబంధించిన పనులే ఉన్నాయి. సినిమాపై ఉన్న నమ్మకాన్ని వసూళ్లుగా మార్చుకోవాలంటే సరైన టైమ్ ఎంచుకోవడం ముఖ్యం. అయితే విడుదల తేదీ ఛేంజ్ పై ఇప్పటివరకు అనౌన్స్మెంట్ రాలేదు. మరి SYG టీమ్ సంక్రాంతి రిస్క్ నే ఎంచుకుంటుందా.. లేక సోలో రిలీజ్ సవాల్ కు సిద్ధమవుతుందా? దీనిపై క్లారిటీ రావాలంటే మరికొంత సమయం వేచి చూడాల్సిందే.



రూఫ్‌టాప్‌పై స్టైలిష్ డెనిమ్ లుక్‌లో ఆకట్టుకుంటున్న శివాంగి వర్మ

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965